# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

బుధవారం 30, అక్టోబర్ 2024 16 పేజీలు


## డ్రాఫ్ట్ ఓటర్ జాబితా విడుదల



**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త: కరీంనగర్ జిల్లాలో 10 లక్షల 79 వేల 58 మంది ఓటర్ల వివరాలతో డ్రాఫ్ట్ ఓటర్ జాబితా విడుదల చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

2లో...



## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే విజయవంతంగా నిర్వహించాలి

- నవంబర్ 6 నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ
- సర్వే నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను కలెక్టర్లు పకడ్బందీగా పూర్తి చేయాలి
- సర్వే షెడ్యూల్డ్‌పై విస్తృతంగా ప్రచారం నిర్వహించాలి
- కుటుంబ సర్వేపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,ఆర్థిక,ఇంధనశాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు.మంగళవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,ఆర్థిక,ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు మధిర తహశీల్దార్ కార్యాలయం నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి,ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై సమీక్షించారు.

## ధాన్యం తరలింపులో దాగుడు మూతలు

2లో..



- గ్రామాలలో 20 రోజులుగా వరికోతలు
- ధాన్యం కొనే దిక్కులేదు.. రోడ్లపై ఎండబోసి.. దిక్కులు చూస్తున్న రైతులు
- ఎల్లలు దాటిన వందలాది లారీల వరిధాన్యం
- 1850 రూపాయలకు తెగనమ్ముకుంటున్న రైతులు

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: అటు దేశంలో, ఇటు రాష్ట్రంలో ప్రభుత్వాలు వస్తు, పోతుంటాయి. నాయకులేవరైన దేశానికి వెన్నముక రైతులు అంటూ నామజపం చేస్తారు. తీర రైతులు పండించిన వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేయడానికి ఏ ప్రభుత్వాలు ముందుకు రావు.. వేదికలపై మాటలకు మాత్రమే నేతల హామీలు మిగిలిపోతున్నాయి.

## ప్రాణాలతో ప్రైవేట్ ఆసుపత్రుల వ్యాపారం

2లో..

**వైద్యుల నిర్లక్ష్యానికి 11నెలల చిన్నారి మృతి.. ఆందోళనకు దిగిన కుటుంబీకులు**



జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: కరీంనగర్ జిల్లాలో కరీంనగర్ పట్టణమే వైద్య వ్యాపారానికి దర్పణంగా నిలువగా.. దానికి మేము ఏం తక్కువ అన్న విధంగా జమ్మికుంట వ్యాపార కేంద్రంలో ప్రైవేట్ ఆసుపత్రులు కుప్పలు, తెప్పలుగా రోజుకో కొత్త బోర్డులు పెట్టి.. ఆసుపత్రులు ప్రారంభిస్తున్నారు.

2లో..

## కన్నతల్లితోనే కాటికి

**విద్యుదాఘాతంతో తల్లీకూతురు దుర్మరణం**

**మృత్యువు లోనూ వీడని పేగు బంధం**

రామగిరి-ప్రభాతవార్త: రామగిరి మండలం రత్నాపూర్ (రాంనగర్)లో విషాదం చోటుచేసుకుంది.

2లో...





# ధాన్యం తరలింపులో దాగుడు మూతలు

మొదటి పేజీ తరువాయి...

ఈ ఖరీఫ్ సీజన్‌లో రైతులు అతివృష్టి, అనావృష్టిల వల్ల అంతంత మాత్రంగా చేతికి అందివస్తున్న వరి పంటలను రైతులు వ్యవసాయ బావుల వద్ద ముందస్తుగా నాట్లు వేసిన వాళ్లు. గత 20 రోజులుగా వరి కోతలు ముమ్మరంగా కోసి, ఎక్కడ గుంట భూమి దొరికితే అక్కడ వరిధాన్యం అరబెడుతున్నారు. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలో హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, కమలాపూర్, ఇల్లందకుంట మండలాల పరిధిలో రైతులు, గత 15 రోజులుగా ఇటు జమ్మికుంట పాత వ్యవసాయ మార్కెట్ ఆవరణలో 50 రైతు కుటుంబాలు ధాన్యాన్ని అరబెట్టి, సర్కారు కొనుగోళ్ల కోసం కళ్లల్లో వత్తలు వేసుకుని ఎదురుచూస్తుండగా, గ్రామాల పరిధిలో ఎక్కడ చూసిన రైతులు తప్పనిసరి పరిస్థితులలో తారు రోడ్లపై పచ్చి వరిధాన్యాన్ని రోడ్లపైన పోసి ఆరబెడుతున్నారు. 15రోజులు గడస్తున్న ఈ రోజు వరకు రాష్ట్ర సర్కారు నుండి సహకార సంఘాలకు, డిసిఎంఎస్‌లకు, ఐకెపి కేంద్రాలకు వరిధాన్యం కొనుగోళ్లు చేయమంటూ ఎలాంటి ఉత్తర్వులు రాకపోవడంతో, పండుగ పూట అవసరాల కోసం ఎదురుచూసిన రైతులు చేసేదేమిలేక, రైస్ మిల్లర్లకు అంధ్ర ప్రాంతాల బ్రోకర్లకు అగ్గువ సగ్గువగా తెగనమ్ముకుంటున్నారు. మంగళవారం జమ్మికుంట వ్యవసాయ పాత మార్కెట్ ఆవరణలో వల్బాపూర్, పెద్దంపల్లి, జగ్గయ్యపల్లి, మాచనపల్లి, కేశవపూర్ గ్రామాలకు చెందిన రైతులు దిక్కుతోచని స్థితిలో, ఆంధ్ర ప్రాంతానికి చెందిన బ్రోకర్‌కు సుమారు వందలారీల వరిధాన్యాన్ని, క్వింటాకు 1900 రూపాయల నుండి 1850 రూపాయల వరకు అమ్ముకోగా.. పెద్ద మొత్తంలో లారీలు కాకినాడ తరలివెళ్లాయి. రాష్ట్ర ప్రభుత్వం రైతులను " ఇదిగో నాయనా పలివచ్చే.. అదిగో నాయన పులివచ్చే.. అన్న " చందంగా తాత్సరం చేస్తూ, రైతులను నట్టేటముంచారు. కారుమబ్బులు కమ్ముకస్తుండడంతో, వానో, వరుపో.. అన్న భయంతో రైతులు చేతికచ్చే పంట నేలపాలు కాకుండా వరి కోతలు ముమ్మరం చేసారు. గ్రామాలలో ధాన్యం అరబెట్టుకోవడానికి స్థలాలు లేకపోవడంతో, అనేక గ్రామాల ప్రజలు, వారి గ్రామానికి అనుకుని ఉన్న తారురోడ్డుపై కుప్పలు, తెప్పలుగా వరిధాన్యం అరబెట్టడంతో, రహదారి గుండ వెళ్లే వాహనాదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గతంలో ఉన్న ప్రభుత్వం దసరా పండుగ తర్వాత గ్రామాలలో నేరుగా వరిధాన్యం కొనుగోలు కేం ద్రాలను ఏర్పాటుచేసి, అమ్ముకునే అవకాశం కల్పించారు. ఇప్పుడు దసరా పండుగ పాయే.. దీపావళి పండుగ వచ్చే.. వరిదాన్యం కొనుగోలు దిక్కులేకపోవడంతో, రైతులు ప్రభుత వ్వంపై ఆగ్రహం వ్యక్త చేస్తున్నారు. ధాన్యం కొనేవారు లేకపోవడంతో, రైస్ మిల్లుల యజమాన్యాలు గతంలో ప్రభుత్వం నుండి తీసుకున్న వేలాది క్వింటాళ్ల సిఎంఆర్ ధాన్యాన్ని అమ్ముకుని, కొంత మంది క్యాష్ చేసుకోగా, ఆ సొమ్మును కక్కించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుండడంతో, హుజురాబాద్ నియోజకవర్గంలోని పలువురు రైస్‌మిల్లర్లు రైతుల నుండి అగ్గువ, సగ్గువగా వందలాది సంఖ్యలో వరిధాన్యాన్ని కొనుగోలు



చేస్తుండడంతో, రైతులు క్వింటాకు 300-500 రూపాయల వరకు నష్టపోతున్నారని, రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్న రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకునీరెత్తనట్లుగా వ్యవహరించడం పట్ల రైతులు దుమ్మెత్తి పోస్తున్నారు. తక్షణమే ధాన్యం కొనగోలు కేం ద్రాలు ప్రారంభించాలి.. పిఎసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్ మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్‌రావు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఖరీఫ్ సీజన్ వరిధాన్యం మార్కెట్‌కు 15రోజులుగా వస్తున్నప్పటికి, ఇంత వరకు ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, జమ్మికుంట సహకార సంఘం అధ్యక్షులు పొనగంటి సంపత్, మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావులు ప్రభుత్వ తీరుపై అసహనం వ్యక్తం చేసారు. మంగళవారం జమ్మికుంట పాత వ్యవసాయ మార్కెట్ ఆవరణలో వరిధాన్యం కొనుగోలు కేం ద్రాన్ని వారు సందర్శించారు. రైతులు కొనుగోలు కేం ద్రానికి తీసుకు వచ్చిన ధాన్యాన్ని పరిశీలించగా, వాటిని ప్రభుత్వ మద్దతు ధరకు క్వింటాకు 2321 రూపాయలు చెల్లించి, కొనేనాథుడు కరువైపోయాడు. ఇప్పటికే రైతులు వరిధాన్యం కొనేవారు లేక, బయట బ్రోకర్లకు, ఇతర క్యాన్వాసింగ్ ఏజెంట్లకు అమ్ముకుని నష్టపోతున్నారని సంపత్, చైర్మన్ రాజేశ్వర్‌రావులు ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేసారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను ఎలాగు నేరవేర్చలేదు.. కనీసం వారు పండించిన పంటను ప్రభుత్వ మద్దతు ధరలకు, సకాలంలో కొనుగోలు చేసి, రైతులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేసారు. ఆంధ్ర ప్రాంతానికి చెందినవారు ఈ ప్రాంతం నుండి సన్నరకం వరిధాన్యాన్ని 2400 రూపాయలకు క్వింట చొప్పున ఇప్పటికే వందలాది లారీలు బయటి ప్రాంతాలకు తరలివెళ్లాయని, వారు ఆవేదన వ్యక్తం చేసారు. రోడ్లపై ధాన్యాన్ని రైతులు ఆరబోస్తుంటే.. వాహనాలు వడ్లమీదుగా వెళ్లి, వడ్లు బియ్యం అవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేసారు. ప్రభుత్వం ఏ రోజుకు ఆరోజు ధాన్యం కొనుగోలు విషయాన్ని దాటవేయడం సిగ్గుచేటన్నారు. తక్షణమే కొనుగోలు కేంద్రాలు ప్రారంభిచకపోతే, రైతులతో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ మిర్పాల తిరుపతిరావు, రైతు దాసరి భూమయ్య, దాసరి రాజయ్యలతో పలువురు రైతులు ఉన్నారు.

# కన్నతల్లి తోనే కాటికి

మొదటి పేజీ తరువాయి...

ఇంట్లో విద్యుదాఘాతంతో తల్లి కల్వల పోచమ్మ(65), కుమార్తె గడ్డం కొమురమ్మ(45) మృతిచెందారు. తల్లీకుమార్తెల మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కనకయ్య తన భార్యతో కలిసి రత్నాపూర్(రాంనగర్)లో అద్దెకు ఉంటూ జీవనం సాగిస్తున్నాడు. రాత్రి వేళ ఇళ్ళంతా మంటలు వ్యాపించి పొగతో ఊపిరాడకా తల్లీకూతురు మృతిచెందినట్లు స్థానికులు, పోలీసులు ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చారు. మృతి చెందిన సమయంలో తల్లీకూతురు ఒకరికొకరు చేతులు పట్టుకొని మంచం లోనే తుదిశ్వాస విడిచారు. వీరితో పాటు ఇంట్లో మూగజీవాలైన పెంపుడు కుక్క, ఒక కోడి కూడా చనిపోయాయి. ఇంట్లోని వస్తువులతో పాటు కూలర్, విద్యుత్ వైర్లు కూడా పూర్తిగా కాలిపోయాయి. సంఘటన స్థలాన్ని గోదావరిఖని ఏసీపి మడత రమేష్, మంథని సీఐ రాజు పరిశీలించారు. షార్ట్‌సర్క్యూట్ వల్లే ప్రమాదం జరిగిందని, ప్రాథమిక విచారణలో తెలిసిందని ఏసీపి మడత రమేష్ తెలిపారు. పూర్తి వివరాలు విచారణ అనంతరం వెల్లడిస్తామని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చంద్రకుమార్ తెలిపారు.

# డ్రాఫ్ట్ ఓటర్ జాబితా విడుదల

మొదటి పేజీ తరువాయి...

కరీంనగర్ జిల్లా పరిధిలో గల 26-కరీంనగర్, 27-చొప్పదండి(ఎస్), 30-మానకొండూర్(ఎస్), 31 హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో జనవరి 1, 2025 నాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రజల వివరాలతో డ్రాఫ్ట్ ఓటర్ జాబితా విడుదల చేశామని, 26-కరీంనగర్ నియోజవర్గంలో మొత్తం 3,66,646, మంది ఓటర్లు, 27-చొప్పదండి(ఎస్) నియోజకవర్గంలో మొత్తం 2,34,501 మంది ఓటర్లు, 30-మానకొండూర్(ఎస్) నియోజకవర్గంలో మొత్తం 2,26,567 మంది ఓటర్లు, 31-హుజురాబాద్ నియోజకవర్గంలో మొత్తం 2,51,344 మంది ఓటర్లు ఉన్నారు. మన జిల్లాలో మొత్తం 5,28,823 మంది పురుషులు, 5,50,174 మంది స్త్రీలు, 61 మంది ఇతరులు ఓటర్లు ఉన్నారని, మరో 588 పురుషులు, 30 మహిళలు సర్వీస్ ఓటర్లుగా ఉన్నారని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన ప్రజలు తమ పేర్లను డ్రాఫ్ట్ ఓటర్ జాబితాలో చెక్ చేసుకోవాలని, లేని పక్షంలో నవంబర్ 29లోగా దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. నవంబర్ 9,10 తేదీలలో ప్రతి పోలింగ్ కేంద్ర పరిధిలో ప్రత్యేక క్యాంపులను సైతం ఏర్పాటు చేస్తామని, వీటిని వినియోగించుకుని అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

# ప్రాణాలతో ప్రైవేట్ ఆసుపత్రుల వ్యాపారం

మొదటి పేజీ తరువాయి...

వీరికి ఏజెంట్లుగా గ్రామీణ ప్రాంతాలకు చెందిన అర్ఎంపి వైద్యులు, మరికొంత మంది మెడికల్ బ్రోకర్లు, చిన్న చితక వ్యాదులను బూతద్దంలో చూపెట్టి, గ్రామీణ ప్రాంత అమాయక ప్రజలను భయబ్రాంతులకు గురిచేసి, జమ్మికుంట ప్రైవేట్ ఆసుపత్రులకు తీసుకువచ్చి ఇష్టారాజ్యంగా లింగానిర్ధారణ పరీక్షలు, భృణహత్యలు, గర్భ సంచుల తొలగింపు ఈ పట్టణంలో నిత్య వ్యాపారంగా మారిపోయింది. అయిన పట్టించుకునే నాథుడే కరువైయ్యాడు. 11నెలల చిన్నారికి ఆరోగ్యం సుస్తు చేసిందని, జమ్మికుంట పట్టణంలోని వాత్సల్య పిల్లల ఆసుపత్రికి తీసుకువస్తే.. " కొండ నాలుకకు మందు వేస్తే.. ఉన్న నాలుక ఊసిపోయినట్లు.. " వైద్యుల నిర్లక్ష్యానికి ఆ పసిగుడ్డు ప్రాణాలు వదలడంతో, తల్లిదండ్రులు ఆందోళనకు దిగిన సంఘటన జమ్మికుంట పట్టణంలో చోటు చేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. జమ్మికుంట మండలం బిజిగిరిషరీఫ్ గ్రామానికి చెందిన రియాన్స్‌ను వారి తల్లిదండ్రులు వాత్సల్య ఆసుపత్రికి రెండు రోజుల క్రితం తీసుకువచ్చారు. వైద్యం అందించిన ఆసుపత్రి వైద్యులు సోమవారం అర్ధరాత్రి హస్పిటల్‌లో బాబు పరిస్థితి విషమంగా ఉందని, సదురు ఆసుపత్రి వైద్యుడు దేవేందర్‌రెడ్డికి సమాచారం ఇచ్చినప్పటికి డాక్టర్ రాకుండా నిర్లక్ష్యం చేయడంతో తమ బాబు పరిస్థితి విషమంగా మారిందని తల్లిదండ్రులు విలేకరులకు తెలిపారు. కొన్ని గంటల తర్వాత వచ్చిన వైద్యుడు బాబును హన్మకొండ అమృత హస్పిటల్‌కు తీసుకెళ్లాలని సూచించగా, అక్కడికి వెళ్లాక.. అప్పటికే బాబు చనిపోయినట్లు తల్లిదండ్రులు తెలిపారు. దీనితో జమ్మికుంట వాత్సల్య ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యం వల్లనే తమ బాబు చనిపోయాడంటూ తల్లిదండ్రులు, బంధువులు ఆందోళనకు దిగారు. ఆసుపత్రిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలంటూ, మృతి చెందిన చిన్నారి తల్లిదండ్రులు సూరం నరేష్-స్నేహాలు డిమాండ్ చేసారు. మృతి చెందిన చిన్నారిని పోస్టుమార్టం నిమిత్తం జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. జమ్మికుంటలో ప్రైవేట్ ఆసుపత్రులలో జరుగుతున్న సంఘటనలపై కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, వైద్యాధికారిణి సుజాతలు తక్షణమే విచారణ జరిపించాలని జమ్మికుంట పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే విజయవంతంగా నిర్వహించాలి

మొదటి పేజీ తరువాయి...



సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు తయారు చేసిన ప్రణాళిక, సర్వే ఉద్దేశం, జిల్లాస్థాయిలో కలెక్టర్‌లు తీసుకోవాల్సిన చర్యలు మొదలగు అంశాలను ఉప ముఖ్యమంత్రి వివరించారు. ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే (సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే) నిర్వహణ విధి విధానాలను క్యాబినెట్ సమావేశంలో చర్చించి ఆమోదించామని అన్నారు. ఈ సర్వేలో ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి రాజకీయ, కుల వివరాలను సేకరిస్తామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఉన్నతమైన ఆలోచనతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేపడుతుందని, బీసి ఎస్సీ, ఎస్టీ ఇతర బలహీన వర్గాల అభ్యున్నతి కోసం వివిధ సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ అవకాశాల వారికి మెరుగు పరచడానికి తగిన ప్రణాళికలు తయారు చేసేందుకు ఈ సర్వే ఉపయోగిస్తామని ఉప ముఖ్యమంత్రి అన్నారు. ప్రజా ప్రభుత్వం చేపట్టే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లక్షల మంది జీవితాల్లో మార్పు తీసుకొని వస్తుందని, అధికారులు వివరాలను సేకరించే క్రమంలో జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ప్రతి ఇంటి నుంచి వివరాలు సేకరణ జరగాలని దానికి తగిన విధంగా ప్లాన్ తయారు కావాలని అన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు అవసరమైన ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్‌లను గుర్తించి వారికి అవసరమైన శిక్షణ అందించాలని, గ్రామం మండల జిల్లాస్థాయి ప్రభుత్వ అధికారులను ఎంపిక చేయాలని, సిఆర్‌పి, గెస్ట్ టీచర్ల సేవలు తీసుకోవచ్చని అన్నారు. 150 కుటుంబాలకు ఒక ఎన్యుమరేటర్ ఉండేలా ఈబి మ్యాప్‌లను అప్‌డేట్ చేయాలని, ఎన్యుమరేటర్‌కు నిర్దిష్టమైన ఎన్యుమరేషన్ బ్లాక్ (ఈబి) కేటాయించాలని, 10 ఈబి బ్లాక్‌లకు డేటా సేకరణ పర్యవేక్షణకు సూపర్వైజర్ ఉండాలని, సూపర్వైజర్ 10 శాతం ఇండ్లను ర్యాండంగా ఎంచుకొని డేటా వివరాలు తనిఖీ చేయాలని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు ప్రతి మండలానికి ఒక జిల్లాస్థాయి అధికారులు నోడల్ అధికారిగా నియమించాలని, ఇలాంటి పెద్ద స్థాయి సర్వేలలో గత అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వాలని, ఎన్యుమరేటర్ సూపర్వైజర్‌లకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. సర్వే నిర్వహణకు అవసరమైన ఫారంలు మార్గదర్శకాలు ముద్రణ స్టేషనరీ ఏర్పాట్లు చేయాలని, ఇండ్ల జాబితా చేపట్టాలని అన్నారు. సర్వే షెడ్యూల్ వివరాలు ప్రజలకు చేరేలా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని నవంబర్ 6 నుంచి సర్వే ప్రారంభించాలని అన్నారు. రోజువారి సర్వే పూర్వకతిని జిల్లా వారీగా ఏ రోజుకారోజు సాయంత్రం 6 గంటలకు తెలియజేయాలని అన్నారు. సిఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ జిల్లా యంత్రాంగం సమన్వయంతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్‌ల బాధ్యతలు స్పష్టంగా తెలియజేసామని ఏ ఇండ్లు మిస్ కాకుండా ఇండ్ల జాబితా ప్రక్రియ పూర్తి చేయాలని, షెడ్యూల్ రూపకల్పన, స్టీకర్, అవసరమైన సామాగ్రి సేకరణ పూర్తి చేయాలని ఆదేశించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు అవసరమైన ఎన్యమరేటర్లు, సూపర్‌వైజర్, డేటా ఎంట్రీ ఆపరేటర్ నియామకం జరగాలని, వీరికి జిల్లాస్థాయిలో అవసరమైన శిక్షణ అందించాలని, ప్రజల వివరాలకు గోపిక పాటించడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎన్యుమరేటర్లకు స్పష్టమైన ఆదేశాలు అందించాలని సిఎస్ సూచించారు. రాష్ట్ర బిసి రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ చరిత్రలో నిలిచిపోయే ప్రక్రియ అవుతుందని అన్నారు. సర్వే నిర్వహణపై శాసనసభ తీర్మానం ప్రవేశపెట్టి, క్యాబినెట్‌లో ఆమోదం పొంది సంబంధిత ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు. ప్రతి 150 కుటుంబాలకు ఒక ఎన్యుమరేటర్ సిద్ధం చేయాలని అన్నారు. సర్వే ప్రక్రియ పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు. సూపర్వైజర్‌లు సర్వే వివరాలు ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ క్రాస్ చెక్ చేసుకోవాలని అన్నారు. సిఎస్ నుంచి క్షేత్రస్థాయి అధికారి వరకు సమన్వయంతో పనిచేస్తూ ఏ తప్పులు లేకుండా సర్వే నిర్వహించాలని దేశానికే రోల్ మోడల్ విధంగా మన పనితీరు ఉండాలని అన్నారు. రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్‌రెడ్డి మాట్లాడుతూ సర్వేనిర్వహణ షెడ్యూల్ ప్రజలకు తెలిసేలా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. సర్వే పూర్తిచేసిన ఇంటికి స్టిక్కర్ అంటించాలని అన్నారు. నవంబర్ 6 నుంచి సర్వే ప్రారంభమవుతుందని, నవంబర్ నెల చివరి వరకు ప్రతి ఇంటి సర్వే పూర్తిచేసే వివరాలు ఆన్‌లైన్‌లో పక్కాగా నమోదు చేయాలని అన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ, ఎన్యుమరేటర్‌లతో ఇంటింటి సర్వే నిర్వహించడం ఎంత ముఖ్యమో, ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి డాటా ఎంట్రీ వివరాలను ప్రాప్తి చేయడం అంతే ముఖ్యమని అన్నారు. అనంతరం ధాన్యం కొనుగోలుపై మంత్రి ఉత్తం సమీక్షిస్తూ జిల్లాలలో నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తిస్థాయిలో వెంటనే ప్రారంభించాలని మంత్రి ఆదేశించారు. జిల్లాలో వచ్చే ధాన్యం దిగుబడి, అందుబాటులో ఉన్న గోడౌన్ సామర్థ్యం మేరకు అవసరమైతే ఇంటర్మీడియట్ గోడౌన్లను సిద్ధం చేసుకోవాలని అన్నారు. మిల్లింగ్ చార్జీలు గతంలో చాలా తక్కువగా ఉండేవని, వీటిని పెంచేందుకు క్యాబినేట్ సబ్ కమిటీ సిఫార్సు చేసిందని అన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి మన కొనుగోలు కేంద్రాలకు దాన్యం రాకుండా చూడాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్, అదనపు కలెక్టర్ గౌతంరెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి గంగారెడ్డి సేవలు మరువలేనివి

**- ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని అధిష్టానం గౌరవిస్తుంది**

**- జీవన్‌రెడ్డి ఆశీర్వాదంతోనే ఎదిగాను**

**- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :





కాంగ్రెస్ పార్టీకి గంగారెడ్డి చేసిన సేవలు మరువలేనివని నాయకులు,ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి గౌరవానికి భంగం కలుగకుండా అదిష్టానం గుర్తిస్తుందని,ఆయనకు కష్టకాలంలో మనం అండగా ఉంటామని రాష్ట్ర ప్రభుత్వ విప్,ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు.ఇటీవల హత్యకు గురైన కాంగ్రెస్ నాయకుడు మారు గంగారెడ్డి సంతాపసభ మంగళవారం జగిత్యాలలో నిర్వహించగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి,చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,పెద్దఎత్తున కార్యకర్తలు పాల్గొనగా లక్ష్మణ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్బంగా లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో 10 ఏండ్లు రాచరిక పాలన సాగించారని విమర్శించారు. కార్యకర్తలను ఎన్ని ఇబ్బందులు పెట్టిన భరించమని తెలిపారు.కొత్తగా చేరివారికి కాకుండా పాత కార్యకర్తలకు గుర్తింపును ఇచ్చే విధంగా నామినేటెడ్ పదువుల్లో అవకాశం కల్పించే విధంగా సిఎం,పిసిసి అద్యక్షుడి దృష్టికి తీసుకుపోతానని లక్ష్మణ్‌కుమార్ స్పష్టం చేశారు.జీవన్‌రెడ్డి కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకున్నారని,మారు గంగారెడ్డి లాంటి సీనియర్ నాయకుడు చనిపోతే ఎమ్మెల్సీ కుటుంబ సభ్యుడిని కోల్పోయినట్టు బాధపడ్డారని అటువంటి నాయకుడు మనకు దొరకడం అదృష్టంగా భావించాలని పేర్కొన్నారు.గంగారెడ్డి హత్య పట్ల జీవన్‌రెడ్డి బాధతో ఉన్నారని ఆయన బాధను అదిష్టానం అర్థం చేసుకుందని,తగిన గుర్తింపు ఇస్తుందన్నారు.మామూలు కార్యకర్తలుగా ఉన్న నేను,చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంలను జీవన్‌రెడ్డి ఈ స్థాయిలో నిలిపారని కొనియాడారు.అదిష్టానంతో కొట్లాడి మాకు టిక్కెట్లు ఇప్పించారని చెబుతూ జీవన్‌రెడ్డి ఆశీర్వాదంతో మేము ఇంత ఉన్నత పదవిలో ఉన్నామని ఆయనకు రుణపడి ఉంటామని తెలిపారు.కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ ముఖ్యమంత్రిపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు.ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ కార్యకర్తల కోసం పరితపించే నాయకుడు జీవన్‌రెడ్డి అని అన్నారు.జీవన్‌రెడ్డి ఒంటరి కాదు రాష్ట్రంలోని లక్షలాది మంది కాంగ్రెస్ కార్యకర్తలు అండగా ఉన్నారని పేర్కొ న్నారు. 1996 ఉప ఎన్నికల్లో అప్పటి సిఎం చంద్రబాబు జీవన్‌రెడ్డిని ఓడించాలని ఎన్నికుట్రల పన్నిన ఓటర్లు నాయకుడిని చూసి జీవన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించారని గుర్తు చేశారు.ఎమ్మెల్యే అవ డానికి జీవన్‌రెడ్డి కారణమని అన్నారు. గంగారెడ్డి హత్యపై పోలీసులు లోతుగా విచారిం చాలని ప్రభుత్వ విప్ అన్నారు.కాంగ్రెస్ నాయకుడు, మాజీ ఎంపిటిసి మారు గంగారెడ్డి హత్య విషయంలో పోలీసులు లోతుగా విచారణ చేపట్టాలని జిల్లా ఎస్పీకి ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ సూచించారు.హత్య విషయంలో తూతూ మంత్రంగా ఎఫ్ఐఆర్ చేసి నిందితుడిని రిమాండ్‌కు పంపిస్తే సరిపోదని హత్య వెనుక ఎవరున్నారో కనిపెట్టాలన్నారు.నిందితుడు వాడిన కారు,కారులో ఎవరెవరు వచ్చారనే దానిపై విచారణ చేపట్టాలని పోలీసులను విప్ ఆదేశించారు.హత్య వెనుక ఎంతటి వారున్న వదిలిపెట్టొదన్నారు.కార్యకర్తలు,అధైర్యపడొద్దని లక్ష్మణ్ కుమార్ సూచించారు.

# డిఎలపై ప్రకటనను సమీక్షించి,కనీసం మూడు డిఎలనైనా మంజూరు చేయాలి

**-317జీవో ద్వారా బాధితులైన ఉపాధ్యాయులందరికీ న్యాయం చేయాలి**

**-అన్ని రకాలైన పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి**

**-ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలి**

**-తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ డిమాండ్**



జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :

జగిత్యాల మండల అర్బన్ గ్రామీణ మండలాల్లో టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి,సమస్యలను సేకరించడంతోపాటు సభ్యత్వ నమోదు గావించడమైంది.ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న జగిత్యాల జిల్లా అధ్యక్షులు బోగ రమేష్ మాట్లాడుతూ ఇప్పటి వరకు ఐదు డిఎలు పెండింగ్‌లో ఉండగా సాక్షాత్తు ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన టిజిఇజెఎసి సమావేశంలో కనీసం మూడు డిఎలనైనా ప్రకటిస్తారని ఎదురుచూసినటువంటి ఉద్యోగ ఉపాధ్యాయులకు తీవ్ర నిరాశ మిగిల్చినారని రెండు డిఎల పేరుతో ఒకటి ప్రస్తుతం మరొకటి మార్చిలో అని చెప్పడాన్ని టిపిటిఎఫ్ తరపున తీవ్రంగా నిరసిస్తున్నామని ప్రభుత్వం తాను నిర్ణయించుకున్న కార్యక్రమాలకు మాత్రం వేల కోట్ల రూపాయలను కేటాయిస్తూ ఉద్యోగ, ఉపాధ్యాయుల విషయంలో మాత్రమే ఆర్థిక పరిస్థితులను కారణంగా చూపుతూ డిఎలు పిఆర్సీ వంటి వాటిని ప్రకటించకుండా వాయిదాలు వేయడాన్ని టిపిటిఎఫ్ తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. డిఎలను పున:సమీక్షించి కనీసం మూడు డిఎలు వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నామని లేనియెడల ఉద్యమ కార్యాచరణ చేపట్టవలసి ఉంటుందని తెలిపారు.ప్రాథమిక పాఠశాల లను బలోపేతం చేయా లని అన్నారు.317 జీవో ద్వారా వారి స్థానికతను కోల్పో యి, ఇతర జిల్లా లకు పంపిం చిన టువంటి ఉపాధ్యాయు లంద రినీ విడతల వారీగానైనా వారి సొంత జిల్లాలకు వెళ్లే ఏర్పాటు కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న టిపిటిఎఫ్ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కుల రాంచంద్రం మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు ఓటు హక్కు కల్పించాలని నెలల తరబడి పెండింగ్‌లో ఉన్నఅన్ని రకాలైన బిల్లులను వెంటనే చెల్లించుటకు తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా టిపిటిఎఫ్ నాయకులు గొడుగు రఘుపతియాదవ్, కూరగాయల చంద్రశేఖర్,ఎడ్ల గోవర్ధన్,మహమ్మద్ ఫక్రొద్దిన్,గొల్లపల్లి సత్యానారాయణ, సంతోష్ కుమార్,వేముల సుధాకర్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొ న్నారు.

# ఎఐటియుసి 105వ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయండి

గోదావరిఖని, ప్రభాతవార్త.

ఎఐటియుసి 105వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జయప్రదం చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, ఆర్జీ 1 బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషంలు పిలుపునిచ్చారు. మంగళవారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో జరిగిన ఎఐటియుసి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశ కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి పోరాటాలు, సమ్మెలు చేసి అనేక చట్టాలను సాధించి పెట్టిన ఘనత ఎఐటియుసిదని అన్నారు. అక్టోబర్ 31న సింగరేణిలో సెలవు ఉన్నందున నేడు ఉదయం 7గంటలకు గనులు, డిపార్ట్‌మెంట్లపై ఎఐటియుసి పతాకాలను ఎగురవేయాలని, అదేవిధంగా 31న గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో ఉదయం 10గంటలకు ఎఐటియుసి పతాకావిష్కరణ కార్యక్రమం ఉంటుందని, సంఘటిత, అసంఘిత కార్మిక వర్గం, ఎఐటియుసి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎఐటియుసి నాయకులు మాదన మహేష్, పర్లపల్లి రామస్వామి, ఉప్పులేటి తిరుపతి, తాళ్ళపల్లి శ్రీనివాస్, ఆశాల సారయ్య, గుంపుల కుమారస్వామి, తాళ్లపల్లి సురేందర్, వినయ్ కుమార్, ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేష్ కుమార్ తదితరులున్నారు.

## నేరాలు-దారుణాలు

# నర్సింగాపూర్‌లో పురుగుల మందు తాగి యువతి ఆత్మహత్య

**- అదనపు కట్నం, అత్తింటి వేధింపులే కారణం**

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన ఆరెల్లి అపర్ణ (27) అనే వివాహిత మంగళవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. అదనపు కట్నం, అత్తింటి వేధింపులు, కుటుంబ కలహాలతో అపర్ణ ఆత్మహత్యకు పాల్పడిందని అపర్ణ కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మంగళవారం శంకర్ ఇంట్లో కుటుంబ ఆస్తి లెక్కలు, అప్పుల వివరాలపై చర్చించారు. అప్పులపై అపర్ణను నిలదీయడంతో మనస్థాపంతో మంగళవారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఈ అగయిత్యానికి ఒడిగట్టింది. మృతురాలికి భర్త శంకర్, ఐదు సంవత్సరాల కుమారుడు, సంవత్సరంన్నర కూతురు ఉన్నారు. శవాన్ని పోస్టు మార్టం నిమిత్తం సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు శంకర్ కుటుంబ సభ్యులపై కేసు నమోదు చేశారు.

# కొండగట్టు వద్ద ఆర్టీసి బస్సు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి

మల్యాల, ప్రభాత వార్త:



కరీంనగర్ – జగిత్యాల ప్రధాన మార్గంలోని కొండ గట్టు స్టేజీ సమీపంలో మంగళవారం రాత్రి ఆర్టీసి బస్సు ఢీకొన్న సంఘటనలో గుర్తు తెలియని వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. వేములవాడ డిపోకు చెందిన ఆర్టీసి బస్సు జగిత్యాల వైపు వెళ్తుండగా శ్రీయాన్స్ హోటల్ సమీపంలో రోడ్డు పై నడుచుకుంటూ వెళ్తున్న గుర్తు తెలియని వ్యక్తిపై దూసుకెళ్ళడంతో అతను అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికుల ద్వారా తెలిసింది. కాగా ఈ సంఘటనతో బస్సు డ్రైవర్ కొంత దూరం అతివేగంగా వెళ్లి అక్కడ వదిలిపోయినట్లు తెలిసింది. కాగా మృతునికి సంబంధించిన వివరాలు ఇంత వరకు తెలియలేదని పోలీసులు తెలిపారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకోని దర్యాప్తు చేస్తున్నారు.

# బాధిత కుటుంబానికి చేయూత

గోదావరిఖని, ప్రబాతవార్త.

షుగర్ వ్యాధితో కాలు కొల్పోయిన ఆటో డ్రైవర్ కండె రామస్వామి కుటుంబానికి సీతారామ సేవా సమితి సభ్యులు మంగళవారం బియ్యం, నిత్యవసర సరుకులు అందజేశారు. అడ్వైజర్ శ్రీ రామోజు చంద్రమౌళి ద్వారా 2500 రూపాయలు, సీతారామ సేవా సమితి గ్రూప్ నుంచి 2500 రూపాయలు మొత్తం 5వేల రూపాయలతో రెండు నెలలకు సరిపడా బియ్యం, నిత్యవసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా సీతారామ సేవా సమితి అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకునే ప్రయత్నంగా తమ సేవా సమితి సభ్యులు ముందుకు రావడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కంది సుజాత, మేడగోని స్వప్న, గాదం సరిత లక్ష్మి, కొండు రమాదేవి, కొప్పుల శ్రీనివాస్, కాలనీవాసులు పులిపాక నర్సింగ్, వడ్లూరి సంతోష్, కండే శ్రావణ్ కుమార్ తదితరులున్నారు



# ఆదర్శ ఉద్యోగులకు ప్రగతి చక్రం పురస్కారాలు

కోరుట్ల, ప్రభాతవార్త




పట్టణంలోని కోరుట్ల డిపో గ్యారేజ్ అత్యధిక ప్రతిభ కనబర్చిన కండక్టర్లు, డ్రైవర్లు, మెకానిక్‌లకు ప్రగతి చక్రం పురస్కారాలను, క్యాష్ అవార్డులకు డిపో మేనేజర్ మనోహర్ అందజేశారు. ఈ అవార్డు గ్రహీతలను ఆదర్శంగా తీసుకొని మిగితా ఉద్యోగులకు కూడా తమదైన శైలితో అత్యధిక ప్రతిభ కనబరిచి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ సూపరింటెంట్ గంగారాం, పెనాన్షియల్ డిప్యూటీ సూపరెండెంట్ బాబు, ట్రాఫిక్ సూపరెండెంట్ వర్షిలాల్, అసిస్టెంట్ మెకానికల్ ఫోర్‌మెన్ ఖాన్, హెడ్ కానిస్టేబుల్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో ఇంటి వద్దకే ఆర్టీసీ లాజిస్టిక్ సేవలు

జగితా్యల జిల్లా కేంద్రంలోని జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లిలతో పాటూ పలు కార్గో లాజిస్టక్స కేంద్రాల నుండి హోమ్ డెలవరీ బుకింగ్ చేసుకున్న పారసల్ ఇక నుండి హైదరాబాద్‌లోని తమ ఇంటి వద్దకు చేర్చనున్నట్లు కరీంనగర్ రిజినల్ కార్గో లాజిస్టిక్స్ అసిసెంట్ మేనేజర్ రామారావు తెలిపారు. హైదరాబాద్‌లోని 31 ప్రాంతాల్లో ఈ హోమ్ డెలవరీ అవకాశాన్ని కల్పించడం జరిగిందని, పార్సిల్ బుకింగ్ చేసుకునే కస్టమర్లు తప్పనిసరిగా తమ పూర్తి వివరాలతో పాటూ ఫిన్ కోడ్ నెంబర్లు బుకింగ్ కేంద్రాల వద్ద తెలియజేయాలన్నారు.

# కోరుట్ల వార్త



## కరపత్రం ఆవిష్కరణ

కోరుట్ల అర్భన్, ప్రభాతవార్త




హిందూ సాంప్రదాయ పండుగలతో అతి ముఖ్యమైన పండుగ దీపావళి గత కొన్ని రోజులుగా పండుగపై సందిగ్ధం నెలకొన్నదని పట్టణ పురోహితులు బ్రాహ్మణ సేవా పరిషత్ అధ్యక్షుడు పాలెపు రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధనలక్ష్మీ పూజలు అక్టోబర్ 31వ తేదిన కేదారేశ్వర వ్రతాలు నవంబర్ 1వ తేదిన చేసుకోవచ్చని, కొత్తగా వ్రతాలు చేసుకునే వారు ప్రారంభం చేసుకోవచ్చన్నారు. పట్టణ ప్రజలంతా దీపావళి పండుగను సుఖ సంతోషాలతో జరుపుకోవాలని కోరుతూ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిషత్ కార్యదర్శి కలకుంట్ల నితిష్‌కుమార్, కోశాధికారి దండంరాజ్ స్వరాజ్, ఉపాధ్యక్షులు బ్రహ్మన్న గారి శంకర్‌శర్మ, కిషన్‌శర్మ, సహాయ కార్యదర్శి బ్రహ్మన్నగారి అరుణ్‌శర్మలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన రూరల్,అర్బన్ మండలాల పాస్టర్స్ ఈవెంజలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :



జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్ కలిసిన జగిత్యాల అర్బన్ రూరల్ మండలం పాస్టర్స్ ఈవెంజలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు. జగిత్యాల పట్టణ, అర్బన్ మండలంలో క్రైస్తవుల స్మశాన వాటిక స్థలం కమ్యూనిటీ హాల్‌నిర్మాణం నిమిత్తం భూమిని కేటాయించాలని కోరుతూ ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ కలిసి వినతి పత్రాన్ని అందజేసిన జగిత్యాల అర్బన్, రూరల్, మండల పాస్టర్స్ ఈవెంజలిస్టులు వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాలని, గత ఏడాది జగిత్యాల పట్టణ టిఆర్‌నగర్‌లో సర్వే నెంబర్ 437లో మైనార్టీలకు 10 ఎకరాల 10 గుంటల స్థలం కేటాయించడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ డా. ఆర్ జీవరత్నం, ప్రెసిడెంట్ డా. యం బెంజిమెన్, ప్రధాన కార్యదర్శి సిహెచ్ వెస్లీ, కోశాధికారి అశోక్‌పాల్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి

మిర్యాలగూడ, అక్టోబర్ 29 ప్రభాతవార్త

విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని మహాత్మాజ్యోతిబాపూలే బిసి గురుకుల పాఠశాల ఏజీవో లింగయ్య అన్నారు. మిర్యాలగూడ మండలం శ్రీనివాస్‌నగర్‌లో గల దామరచర్ల బిసి గురుకుల బాలికల జిల్లా స్థాయి క్రీడలు మంగళవారంతో ముగిశాయి. ఈ కార్యక్రమంలో విజేతలకు బహుమతులు అందజేసిన అనంతరం అయన మాట్లాడుతూ విద్యార్థి దశలోనే వివిధ క్రీడాంశాలలో తమ ప్రతిభచాటి స్నేహ సంబంధాలను పెంపొందించుకోవాలన్నారు. ఈనెల 23 నుండి 29 వరకు నిర్వహించిన ఈ క్రీడల్లో జిల్లాలోని 12 గురకుల పాఠశాలలకు చెందిన 14 జట్లు పాల్గొనగా వాలీబాల్, కబడ్డీ విభాగంలో దామరచర్ల, వాలీబాల్ విభాగంలో అనంతగిరి, చదరంగంలో చందుపట్ల జట్లువిజయం సాధించగా వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఉమాదేవి, వైస్ ప్రిన్సిపల్ సరిత, పిడి ఇందిరారెడ్డి, టడబ్ల్యు అనూష, నాగలక్ష్మి, సరిత, రజిత, పిఇటి శాంతి, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్‌రెడ్డి నిర్ణయం హర్షనీయం

చండూరు, 29అక్టోబర్, ప్రభాతవార్త:

అంతర్జాతీయ స్థాయిలో అతిపెద్ద మహాత్మాగాంధీ విగ్రహం హైద్రాబాద్‌లోని బాపు ఘాట్‌లో ఏర్పాటు చేయనున్న సిఎం రేవంత్‌రెడ్డికి గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీ ఆలోచనా విధానాన్ని ప్రతిబింబించేవిదంగా ప్రపంచంలో అతి పెద్ద మహాత్మాగాంధీ విగ్రహం నిర్మిస్తామని సిఎం నిర్ణయించడం హర్షనీయమని అన్నారు. రేవంత్‌రెడ్డి, మంత్రివర్గం ఆమోదంతో ఈ నిర్ణయానికి సంఘీభావంగా గాంధీజీ విద్యాసంస్థలయందు మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాఠశాల క్యాంపస్‌లోని గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాపూజి చూపించిన సత్యం, అహింసామార్గలో భావి తరాలు నడవాలని, సుస్థిర విద్య, వైద్యంసేంద్రీయ వ్యవసాయం ,ఇంధన వనరులు, పరిశ్రమల స్థాపన ద్వారా సంపూర్ణ గ్రామ స్వరాజ్యం, రామరాజ్యం సాధించాలని ,తద్వారా గాంధీజీ కలలుగన్న అవినీతిరహిత భారతదేశాన్ని నిర్మించుకోవాలని విద్యార్థులకు సూచించారు. గాంధీజీ భారీ విగ్రహం ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి హర్షధ్వానాలతో అధ్యాపకులు, విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు. ,

## ట్రస్మా మిర్యాలగూడ నూతన కార్యవర్గం

### - డివిజన్ అధ్యక్షులుగాకందాల శ్రీనివాసాచారి, పట్టణ అధ్యక్షులుగా వరప్రసాద్

మిర్యాలగూడ, అక్టోబర్ 29 ప్రభాతవార్త

తెలంగాణ రిక్నైజ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్(ట్రస్మా) మరోసారి శ్రీసాయి టెక్నోస్కూల్ ప్రిన్సిపల్ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షులుగాకందాల శ్రీనివాసాచారి, పట్టణ అధ్యక్షులుగా వరప్రసాద్‌లు ఎన్నికయ్యారు. పట్టణంలోని లోటాస్ హైస్కూల్‌లో టస్మా పట్టణ, డివిజన్ కమిటి కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ నిర్వహించారు. ముఖ్యఅతిధిగా మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) పాల్గొని డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్‌చారి, పట్టణ అధ్యక్షులు బొడ్డుపల్లి వరప్రసాద్, సెక్రటరీ ఓరుగంటి శ్యామ్‌సుందర్, ట్రస్మా జిల్లా అర్గనైజింగ్ సెక్రటరీగా సాయి శ్రీనివాస్, ట్రస్మా స్టేట్ కో-అర్డినేటర్‌గా వంగాల నిరంజన్‌రెడ్డి, ట్రస్మా గౌరవ అధ్యక్షులుగా కుందూరు శ్యాంసుందర్‌రెడ్డి, ట్రస్మా జిల్లా గౌరవ అధ్యక్షులుగా అల్లుబెల్లి శ్రీనివాస్‌రెడ్డి, చైతన్యస్కూల్ కరస్పాండెంట్ అర్. నర్సిరెడ్డి, భారత్ హైస్కూల్ ప్రిన్సిపల్‌ఖాన్, కాకతీయ కాన్సెప్ట్ స్కూల్ డైరెక్టర్ వెంకట్, చార్లెస్, శ్రీధర్‌రెడ్డిలతో పాటు ట్రస్మా స్టేట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నాగరాజు, డిస్ట్రిక్‌సెక్రటరీ జి. రవీందర్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీ సలీం, ఎస్‌పిఅర్‌స్కూల్ అయ్యన్నలను శాలువాలు పూలమాలలతో ఘనంగా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారులు లావూరి బాలు, మాలోతు బాలాజీనాయక్, ఎంఇఓ వెంకన్న పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్

*రాజాపేట, అక్టోబర్ 29 ప్రభాతవార్త :*

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు పండించిన సన్నరకం వడ్లకు అదనంగా రూ.500 చెల్లించనుందని, నిబంధనలప్రకారం కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించి గిట్టుబాటు ధరను రైతులు పొందాలని ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్‌అయినాల చైతన్య మహేందర్‌రెడ్డి తెలిపారు. సోమవారం రాత్రి వరకు రాజాపేట మండలంలోని రాజాపేట, రేణిగుంట, పాముకుంట, సింగారం, కుర్రారం, పారుపల్లి, బొందుగుల, సోమారం, దూది వెంకటాపురం, రఘునాథపురం, చల్లూరు, బేగంపేటలలో ధాన్యం కొనుగోలు సెం టర్లను ప్రారంభించిన సందర్భంగా ఆమె మాట్లాడారు.

## స్వచ్ఛ దివాలి... శుభ్ దివాళీ...

కోరుట్ల టౌన్ ప్రభాతవార్త



మున్సిపల్ కమీషనర్ ఆదేశాల మేరకు పట్టణంలోని పురపాలక సంఘం ఆధ్వర్యంలో స్వచ్ఛ దివాళీ... శుభ్ దివాళీ... కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా శివదుర్గా సమాఖ్యలోని సభ్యులు తయారు చేసిన మట్టి పాత్రలతో స్టాల్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ బట్టు తిరుపతి మాట్లాడుతూ దీపావళి రోజు ప్రకృతికి హాని కలిగించకుండా ఉండే విధంగా మట్టి పాత్రాలోనే దీపాలు వెలుగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సానిటరీ ఇన్స్‌పెక్టర్ అశోక్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్, మెప్మా సీఓలు సంధ్యారాణి, గంగరాణి, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌గా ఇలా త్రిపాఠి బాధ్యతలు స్వీకరణ

*నల్గొండ, అక్టోబర్ 29, ప్రభాతవార్త :*

నల్లగొండ జిల్లా కలెక్టర్ గా ఇలా త్రిపాఠి సోమవారం రాత్రి బాధ్యతలు స్వీకరించారు. తెలంగాణ ప్రభుత్వం ఐఏఎస్ అధికారులను భారీగా బదిలీ చేస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. కాగా నల్గొండ జిల్లా కలెక్టర్‌గా ఇంతకాలం పని చేసిన నారాయణ రెడ్డిని రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా బదిలీ చేశారు. ఆయన స్థానంలో నల్గొండ జిల్లా కలెక్టర్‌గా ఇలా త్రిపాటిని నియమించారు. ఆమె రాష్ట్ర పర్యాటక శాఖ సంచాలకంగా పనిచేశారు. ఆమె నల్గొండ జిల్లా నూతన కలెక్టర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించారు. నల్గొండ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన త్రిపాఠికి కలెక్టరేట్ కార్యాలయ అధికారులు ఆమెకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ఆమె మంగళవారం జిల్లా కేంద్రంలోని రోడ్లు భవనములు, సినిమా ఫోటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని తన క్యాంపు కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

# ఉపాధి హామీ పనుల్లో అవకతవకలు గుర్తింపు

## ఎంబి రికార్డు లేకుండానే బిల్లుల చెల్లింపు

గొల్లపల్లి, ప్రభాతవార్త :



గొల్లపల్లి మండలంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా 2023-24 ఆర్థిక సంవత్సరంలో నిర్వహించిన వివిధ గ్రామాలలోని పనులకు సంబంధించి గ్రామ సభలు నిర్వహించి సామాజిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా సామాజిక తనిఖీ నిర్వాహకులు వివిధ గ్రామాల్లో ఫీల్డ్ అసిస్టెంట్లు, టిఎలు, మేట్లు రికార్డులు సరిగా నిర్వహించలేదని ఎంబి రికార్డు లేకుండానే బిల్లులు చెల్లించారని గుర్తించారు. గొల్లపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో 14వ విడత మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులపై సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగిత్యాల జిల్లా అడిషనల్ డిఆర్డీవో సిహెచ్ మదన్మోహన్ హాజరయ్యారు. మండలంలోని 27 గ్రామ పంచాయతీల పరిధిలో 2023-24 ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన ఉపాధి హామీ పనులపై సమీక్ష నిర్వహించారు. ఉపాధి హామీ పనుల్లో చేసిన కూలీల పేర్లను హాజరు పట్టికలో ఉన్నట్లుగా ఆన్‌లైన్‌లో సరిగా నమోదు చేయకపోవడంతో చాలా మంది కూలీలు నష్టపోయారని అధికారులు గుర్తించారు. గ్రామాలలో చేసిన వర్కులకు సంబంధించి నేమ్ బోర్డుల ఏర్పాటు చేయకపోవడం ఎంబి రికార్డు లేకుండానే బిల్లులు చెల్లించడంపై ఫీల్డ్ అసిస్టెంట్లపై అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి పొరపాట్లు జరుగకుండా చూసుకోవాలని అడిషనల్ డిఆర్డీవో మదన్మోహన్ అధికారులకు సూచించారు. సామాజిక తనిఖీల్లో భాగంగా ప్రజావేదికలో 1.40.000 రూపాయల అవకతవకలు జరిగినట్లు గుర్తించారు. వాటిని రికవరీ చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే కూలీలు పనులు చేసిన వాటికి కూలీ డబ్బులు చెల్లించకపోవడంతో కూలీలకు రావాల్సిన డబ్బులు అందించే ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అంబుడ్స్ మెన్ అధికారి కృష్ణారెడ్డి, ఎంపిడివో రామిరెడ్డి, ఎంపివో సురేష్‌రెడ్డి, పిఆర్ఏఈ అసిస్టెంట్ మేనేజర్ దేవేంధర్‌రెడ్డి, ఎస్ఆర్పి పాండురంగ ఎపివో వేణు, అనిల్ పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మే, కంప్యూటర్ ఆపరేటర్లు, టెక్నికల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరుకాపు సంఘం ఏకదాటిపైనే నడవాలి

## రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్యపటేల్

బుగ్గారం, ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం మాజీ జెడ్పిటిసి జిల్లా మున్నూరుకాపు గౌరవ అధ్యక్షులు బాదినేని రాజేందర్ స్వగృహంలో మున్నూరు రాష్ట్రం జిల్లా బాడి సభ్యులు సమావేశమయ్యారు. చెదలు సత్యనారాయణ అధ్యక్షతన పాత్రికేయ సమావేశంతో పాటు కార్యవర్గాన్ని సన్మానించుకున్నారు. రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్యపటేల్ మాట్లాడుతూ ఐదు నెలల క్రితం ఇక్కడే బాధినేని రాజేంధర్ పటేల్ ఇంట్లో పాత్రికేయ సమావేశం ఏర్పాటు చేసి ఎలక్షన్ కొరకై ముందుకెళ్లడం విజయవంతంగా ఎలక్షన్స్ జరుపుకొని చెదలు సత్యనారాయణను గెలిపించుకున్నాం అన్నారు. నేను ఇన్ని రోజులు అమెరికాలో ఉండటం వలన సమావేశాలకు రాలేకపోయాను అయినా సమావేశాలు బాగానే జరుపుకున్నామని అందరిని కలుసుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. గత 5 సంవత్సరాల క్రితం బాదినేని రాజేందర్‌ను గెలిపించుకున్నాం ఎటువంటి సమస్యలు లేకుండా విజయవంతంగా పూర్తిచేసుకున్నామని అన్నారు. 33 జిల్లాలో ఎక్కడా లేనటువంటి విధంగా మనం ప్రమాణస్వీకారం జరుపుకున్నాం రాష్ట్ర కమిటీలో తీర్మానం చేసిన విషయం ఏమిటంటే ఒకటే సంఘ పేరు రిజిస్టర్ మీద ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ఉపాధ్యాక్షులు జెవిఆర్ పటేల్, రాష్ట్ర రైతు విభాగం అధ్యక్షులు సైందవ్ రవికుమార్‌పటేల్, రాష్ట్ర కార్యదర్శి సాయిని పాపన్న పటేల్, మహిళా జిల్లా అద్యక్షులు రచనపటేల్, పాపన్న రాజేశం, శంకర్, రమేష్, లింగారెడ్డి, సమావేశమయ్యారు పలు విషయాలపై చర్చించారు.

# కండ్లపల్లిలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

జగిత్యాల అగ్రికల్చర్, ప్రభాతవార్త :



పశువైద్య పశుసంవర్ధక శాఖ ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 15 నుండి నవంబర్ 14 వరకు జరిగే ప్రభుత్వం సరఫరా చేసిన పశువుల గాలికుంటు వ్యాధి నివారణ టీకాల ఉచిత కార్యక్రమం జరుగుతుంది. జగిత్యాల మండలం కండ్లపల్లి గ్రామంలో మంగళవారం 9 ఆవులు, 54 గేదెలకు గాలికుంటు వ్యాధి ప్రాణాంత కమైందని ఇది వైరస్ వ్యాధి సూక్ష్మతి సూక్ష్మజీవుల వలన పశువులకు ప్రబలి అధిక జ్వరం నోటిలో పొక్కులు పొడవడం సొంగ కారడం మేతమేయలేని స్థితిలో ఉండి పశువులు చనిపోయే ప్రమాదంలో ఉన్నందున ప్రతి ఒక్కరు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పశువులకు ఇప్పించుకొని పశువులను కాపాడాలని పాడి రైతులకు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పొలాస వెటర్నరీ లైవ్‌స్టాక్ ఆఫీసర్ కందుకూరి పూర్ణచందర్, ఆఫీస్ సబార్డినేట్ అనిత, గ్రామ పంచాయతీ సెక్రెటరీ ప్రవీణ్, కారోబార్ గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ధన్వంతరి జయంతి వేడుకలు

గొల్లపల్లి, ప్రభాతవార్త :

గొల్లపల్లి మండల కేంద్రంలోని నాయి బ్రాహ్మణ సంఘ భవనంలో నాయిబ్రాహ్మణ సంఘ మూల పురుషుడు వైద్య నారాయణ ధన్వంతరి నాయిబ్రహ్మణ జయంతి వేడుకలను యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొదటి ఆయుర్వేద వైద్యుడు ధన్వంతరి అని వ్యాధుల నివారణకు ధన్వంతరి ఎంతగానో కృషి చేశారని పేర్కొన్నారు. ఆయుర్వేద వైద్యరంగంలో ఆయన చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎనగుందుల అశోక్, లక్ష్మిరాజం, శ్రీను, శ్రీనివాస్, శేఖర్, రాజు, రావిసుందర్, వెంకటేష్, రవి, రమేష్, కుమార్, శంకర్, మల్లేశ్, గొల్లపల్లి పట్టణ నాయిబ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్‌కు కృతజ్ఞతలు తెలిపిన 22 వార్డు పులి రమశేఖర్

జగిత్యాల అర్బన్, ప్రభాతవార్త :



మంగళవారం నాడు 22 వార్డుకి గత నాలుగు సంవత్సరాల నుండి చాలా కాలం నాటి పారిశుద్ధ్య ఆటోకు చాలా రిపేర్స్ గుర్తించి 22 వార్డుకి కొత్త ఆటో కేటాయించిన గౌరవ ఎమ్మెల్యేకు, గౌరవ చైర్‌పర్సన్, వైస్‌చైర్మన్, కమీషనర్, సానిటరీ ఇన్స్పెక్టర్ ఎస్సై మారుతికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన 22 వార్డు పులి రమ శేఖర్.

# పెండింగ్ డిఎలను వెంటనే విడుదల చేయాలి

బుగ్గారం, ప్రభాతవార్త :



పెండింగ్ డిఎలను అన్నింటిని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని తపస్ రాష్ట్ర కార్యదర్శి రొట్టె శ్రీనివాస్ డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం బుగ్గారపు మండల శాఖ ఆధ్వర్యంలో మంగళ వారం రోజున బుగ్గారం తహశీల్దార్‌కి పెండింగ్ డిఎలను, పిఆర్సీ నివేదికను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని, సిపిఎస్ విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలని వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తపస్ రాష్ట్ర కార్యదర్శి రొట్టె శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం చాలా రోజుల నుండి బకాయి పడ్డ డిఎలను వెంటనే విడుదల చేయాలని కోరారు. తపస్ రాష్ట్ర శాఖ సూచన మేరకు అన్ని మండలాల తహశీల్దార్‌లకు వినతిపత్రం ఇవ్వనైనది తెలిపారు. ఈ కార్యక్రమంలో బుగ్గారం మండల తపస్ శాఖ ప్రధాన కార్యదర్శి తిరునగరి ప్రకాష్, మండల కమిటీ సభ్యులు బి. శ్రీలత, దొంతుల శ్రీధర్, రవిప్రసాద్, లచ్చన్న, అరుణ్‌కుమార్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త



## యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

గొల్లపల్లి, ప్రభాతవార్త :




నేటి సమాజంలో మాదకద్రవ్యాల వినియోగం పెరిగిపోతుందని దురలవాట్లకు యువత బానుసలవుతున్నారని వాటికి దూరంగా ఉండాలని మాదకద్రవ్యాల వ్యసనం చేసుకోవడం వల్ల జీవితం నాశనం అవుతుందని డిస్ట్రిక్ట్ యూత్ ఆపీసర్ రాంబాబు అన్నారు. గొల్లపల్లి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో మై భారత్ నెహ్రూ యువ కేంద్ర జగిత్యాల వారి ఆధ్వర్యంలో మాదకద్రవ్య వ్యసనం, మాదకద్రవ్యాల దుర్వినియోగంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన కరీంనగర్ డిస్ట్రిక్ట్ యూత్ ఆఫీసర్ రాంబాబు మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం ప్రపంచవ్యాప్తంగా ఎదుర్కొంటున్నటువంటి సమస్య అని మన దేశంలో యువత దీనికి ఎక్కువగా ఆకర్షితలవుతున్నారని దానివల్ల వారి బావి భవిష్యత్తు పాడవుతుందని నేటి యువత ఈ అలవాట్లకు బానిసలవుతున్నారని అలాంటి వారితో దూరంగా ఉండాలని, డ్రగ్స్ తీసుకనే వారి యొక్క మానసిక స్థితిలో మార్పులుంటాయని వారు వివిధ నేరాలకు పాల్పడే అవకాశం కూడా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రవికుమార్, చైల్డ్ మ్యారేజ్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ సైకాలజిస్ట్ పోలవేణి భూమేష్, ఎక్స్‌సైజ్ ఆఫీసర్, నిర్వాహకుల మారం గణేష్, యూత్ క్లబ్ సభ్యులు మారం సంతోష్, హరీష్, అభి, కార్తీక్, ఇతరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే

జగిత్యాల రూరల్, ప్రభాతవార్త :



జగిత్యాల మండలం రూరల్ గ్రామాలు కన్నాపూర్ లింగంపేట గ్రామానికి చెందిన లబ్దిదారులకు మంగళవారం రోజున చెక్కులు అందజేయడం జరిగింది. కన్నాపూర్ గ్రామానికి చెందిన రాజయ్యకి సిఎం సహాయనిధి ద్వారా మంజూరైన 31 వేల రూపాయల విలువగల చెక్కును సంజయ్‌కుమార్ అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఆదర్శ మేరకు లింగంపేటకు గ్రామానికి చెందిన డాలి పాల్ సిఎం సహాయనిధి ద్వారా మంజూరైన 21 వేల రూపాయల చెక్కును జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో లబ్దిదారులకు అందజేశారు. వెంట నాయకులు గుంటి రవి భూపెల్లి శ్రీనివాస్ ఉన్నారు.

## గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పంపిణీ

గొల్లపల్లి, ప్రభాతవార్త :



పశువైద్య, పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో గొల్లపల్లి మండలంలో బొంకూర్ గ్రామంలో ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని వెనుగుమట్ల పశువైద్యశాల ఇంచార్జీ డాక్టర్ కొమ్మెర మనీషా పటేల్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఆర్థికసాయంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని వినియోగించుకొని పశువులకు సంక్రమించే వ్యాధుల నివారణకు తోడ్పడాలని ప్రతి రైతు పశువులకు టీకాలు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సహాయక సిబ్బంది మధుమోహన్, సంధ్య, సబార్డినేట్ నర్సయ్య, అజిత్, గోపాలమిత్ర, రవీంధర్, పాడి రైతులు పాల్గొన్నారు.

# కబ్జాలకు గురవుతున్న ప్రభుత్వ స్థలాలను కాపాడాలి

**- మున్సిపల్ సమావేశంలో సభ్యుల వినతి**

మెట్‌పల్లి, ప్రభాతవార్త:





మెట్‌పల్లి మున్సిపల్ పరిధిలో కబ్జాలకు గురవుతున్న ప్రభుత్వ స్థలాలు, నాళాలను పరిరక్షించాలని 18వ వార్డు కౌన్సిలర్ చెట్లపల్లి మీనతో పాటు పలువురు సభ్యులు మున్సిపల్ సమావేశంలో విన్నవించారు. మెట్‌పల్లి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ అధ్యక్షతన మంగళవారం కౌన్సిల్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 7 అంశాలను చైర్‌పర్సన్ ప్రవేశ పెట్టగా.. వాటిపై సమీక్ష నిర్వహించి సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సమావేశంలో వైస్‌చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర్ రావు, కమీషనర్ మోహన్, ఆయా వార్డుల కౌన్సిలర్లు పాల్గొన్నారు. అనంతరం పదవీ విరమణ చేసిన పారిశుద్ధ్య కార్మికురాలు వేంగంటి గంగును పాలకవర్గంతో పాటు మున్సిపల్ అధికారులు, సిబ్బంది ఘనంగా సన్మానించారు.

# ఆయుర్వేద వైద్య రంగంలో ధన్వంతరి చేసిన సేవలు మరువలేనివి

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



ఆయుర్వేద వైద్య రంగంలో ధన్వంతరి చేసిన సేవలు మరువలేనివని నాయి బ్రాహ్మణ సేవా సంఘం మండల అధ్యక్షుడు వసునూరి ఆంజనేయులు కొనియాడారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని నాయి బ్రాహ్మణ సేవా సంఘం భవనంలో మంగళవారం మండల నాయి బ్రాహ్మణులతో కలిసి ఆయన ధన్వంతరి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ధన్వంతరి చిత్రపటానికి మండల నాయి బ్రాహ్మణులు పూల మాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొదటి ఆయుర్వేద వైద్యుడు ధన్వంతరి అని వ్యాధుల నివారణ ఎంతగానో కృషి చేశారని పేర్కొంటూ ప్రపంచానికి ఆయుర్వేద వైద్యాన్ని పరిచయం చేసిన మహనీయుడు ధన్వంతరి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సమ్మెట రాజేష్, మండల ఉపాధ్యక్షుడు రాచకొండ రవి, కార్యవర్గ సభ్యులు సమ్మెల శ్రీనివాస్, ఆషాడపు శోభన్, చింతకుంట భూమన్న, సమ్మెట సంజీవ్, వసునూరి సతీష్, రవి, చింతకుంట రాజగంగారాం, సమ్మెట లక్ష్మీనారాయణ, మండల నాయి బ్రాహ్మణులు పాల్గొన్నారు.

# గడ్డి మందు కొట్టిన చోట విద్యార్థులతో పని చేయించారు

**- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కెజీబీవి విద్యార్థులను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు. జరిగిన సంఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కస్తూర్బా గురుకుల పాఠశాల ఆవరణలో రెండు, మూడు రోజుల క్రిందటే పరిశుభ్రత కోసం గడ్డి మందు కొట్టించారని, విద్యార్థులకు పనిష్మెంట్ పేరుతో గడ్డి తొలగించే పని అప్పగించడంతో అస్వస్థతకు గురైనట్లు తమకు పూర్తి సమాచారం అందిందని అన్నారు. విద్యార్థులు అస్వస్థతకు గురైతే పరామర్శించిన మంథని ఎమ్మెల్యే శీతాకాలం కావడంతో చలి ప్రభావంతో విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని, అస్తమా కారణమనే రీతిలో మాట్లాడారని, మంత్రిగా ఆయన మాట్లాడిన తీరు సరికాదని అన్నారు. చలి కాలంలో ఒక్కరో, ఇద్దరో విద్యార్థులకు అస్తమా ఉంటే అస్వస్థతకు గురవుతారే కానీ వదుల సంఖ్యలో ఒకేసారి అస్వస్థతకు ఎలా గురవుతారనే విషయాన్ని ఆలోచన చేయకుండా మాట్లాడటం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలోని గురుకులాల పని తీరు అధ్వాన్నంగా మారిపోయిందని, ఎక్కడక్కడా ఇలాంటి సంఘటనలే జరుగుతున్నాయని వాపోయారు. గురుకుల పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థుల పట్ల ప్రభుత్వం చిన్న చూపు చూస్తోందని అర్థమవుతుందని అన్నారు. అలాగే ఉపాధ్యాయులు సైతం విద్యార్థులను పనిష్మెంట్ పేరుతో ఇబ్బందికి గురి చేయడం సరికాదని అన్నారు.

# చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

**- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు**

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

విద్యార్థులు చదువులతోపాటు క్రీడల్లోనూ రాణించాలని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణా రావు అన్నారు. మండలంలోని భూపతి పూర్ మహాత్మ జ్యోతి బా పూలే విద్యాలయంలో నిర్వహిస్తున్న ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి ఎంజెపి విద్యాలయాల టోర్నమెంట్స్, సెలెక్షన్స్ ముగియడంతో ఎమ్మెల్యే పాల్గొని గెలుపొందిన విద్యాలయాల జట్లకు స్థానిక నాయకులతో ఉపాధ్యాయులతో కలిసి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ దేహదారుడ్యానికి, మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో దోహద పడుతాయని అన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని చెప్పారు. అంతర్జాతీయ స్థాయిలో, ఒలంపిక్స్ క్రీడల్లో తెలంగాణ సత్తా చాటి చెప్పాలన్నది సిఎం రేవంత్ రెడ్డి లక్ష్యమని అన్నారు. రానున్న రోజుల్లో క్రీడాకారులకు మంచి భవిష్యత్ ఉంటుందని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మినుపాల ప్రకాష్ రావు, సాయిరి మహేందర్, వెంకట రమణా రావు, ముస్త్యాల రవి, అబ్బయ్య, చిలుక సతీష్, జానీ, ప్రిన్సిపల్ రాజేశం, క్రీడాకారులు తదితరులున్నారు.



## మెట్‌పల్లి వార్త

**ఇబ్రహీంపట్నం, మల్లాపూర్**

# పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని మండల వైద్యాధికారి ఎలాల అంజిత్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో పాఠశాల విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను విద్యార్థులకు ఉచితంగా అందజేశారు. అనంతరం విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, మానసిక ఆరోగ్యం సంబంధించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బిఎస్‌కే మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాధారాణి, హెచ్‌ఈవో రమేష్, సూపర్‌వైజర్ ధనుంజయ్, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ

ఎలిగేడు,ప్రభాతవార్త :



తెలంగాణ ప్రభుత్వం గేదెలకు,ఆవులకు గాలికుంటు వ్యాధి రాకుండా ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను పంపిణీ చేస్తుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎలిగేడు పశువైద్యాధికారి ఝాన్సీ అన్నారు. మంగళవారం బురహాన్మియపేట గ్రామంలో 113 గేదెలు,ఆవులకు వ్యాధి నిరోధక టీకాలను వేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సర్జన్ శంకర్,భూపాలమిత్ర సమ్మయ్యలతో పాటు రైతులు పాల్గొన్నారు.

# సిఐటియు ఆధ్వర్యంలో ప్లేకార్డులతో నిరసన

గోదావరిఖని, ప్రభాతవార్త.



క్యూబా దేశంపై అమెరికా విధించిన ఆంక్షలు ఎత్తివే యాలని డిమాండ్ చేస్తూ సిఐటియు అఖిల భారత కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా గోదావరిఖని ప్రధాన చౌరస్తా వరకు సిఐటియు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి, ప్లేకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యం రావు మాట్లాడుతూ క్యూబాపై అమెరికా అనేక సంవత్సరాలుగా నిర్బంధాన్ని, ఆంక్షలను విధిస్తూ ఆర్థికంగా, వాణిజ్యపరంగా క్యూబా దేశాన్ని దెబ్బ తీస్తుందని, దీని వల్ల క్యూబా ప్రజానీకం తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా క్యూబాకు సంఘీభావంగా ప్రతీ ఒక్కరూ నిలబడాలని కోరారు., జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి, జిల్లా కోశాధికారి ఎం.రామాచారి, ఉపాధ్యక్షులు మెండె శ్రీనివాస్, బిక్షపతి, సహాయ కార్యదర్శి ఎస్.రవీందర్, నాయకులు నాగమణి, మహేందర్, రామరాజు, రాజన్న, శివ, మహేశ్వరీ, దీప, వాణి, జమున, రమ, మంజుల, రామలక్ష్మి, గణేష్, నారాయణ, భాగ్యలక్ష్మి, వాసవి, రజిత, సరిత, శంకరమ్మ తదితరులున్నారు.

# వస్త్ర పరిశ్రమను కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది

**-కాంగ్రెస్ పార్టీ పీసీసీ కో ఆర్డినేటర్ సంగీతం శ్రీనివాస్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త




సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని పీసీసీ కోఆర్డినేటర్ సంగీతం శ్రీనివాస్ అన్నారు. బుధవారం ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను సంక్షోభంలోకి తీసుకెళ్లింది బిఆర్ఎస్ ప్రభుత్వం అని అన్నారు. గత పది సంవత్సరాలు అదికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ ఎన్నో సార్లు విద్యుత్ రాయితీపై వినతి పత్రలు అందజేసిన ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేసిన పనిని బిఆర్ఎస్ నాయకులు కేటిఆర్ తో రాయితి వచ్చిందని చెప్పుకోవడం సిగ్గు చేటు అని అన్నారు. 10హెచ్‌పి ల నుండి 25 హెచిపిల వరకు 50శాతం ఇవ్వడం హర్షనీయం అన్నారు. చేనేత వస్త్ర పరిశ్రమకు రాయితి,యారన్ బ్యాంక్ వంటి తీసుక రాలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం యారన్ బ్యాంక్ అందించడం జరిగిందని అన్నారు. పార్టీలకు అతీతంగా సిఎం రిలిఫ్ పండ్ అందించడం జరుగుతుందని అన్నారు.సిరిసిల్ల నియోజకవర్గం, వేములవాడ నియోజకవర్గంలో ఎన్నో అబివృద్ధి పనులు ప్రభుత్వ విప్ హోదలో అది శ్రీనివాస్ పని చేయడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రాయితి ఇస్తామని చేప్పి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిందని అన్నారు.గతంలో బకాయిలు పెడితే కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిందని అన్నారు. వస్త్ర పరిశ్రమకు ఇబ్బందులకు గురి చేసిందని కేటిఆర్ అని అన్నారు. ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ బిసి బిడ్డగా ప్రజలకు సేవ చేస్తే బిఆర్ఎస్ నాయకులు ఓర్వలేక పోతున్నారని అన్నారు.అది శ్రీనివాస్ ఎప్పుడు వచ్చినడు అని కాదు బులేట్ దిగిదా అబివృద్ధి జరిగిందా చూడాలి. కారుకూతలు మానుకో సలహాలు సూచనలు అందించాలని అన్నారు.ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు చొప్పదండి శ్రీనివాస్, మార్కెటన కమిటి చైర్‌పర్సన్ స్వరూప, కాముని వనిత, దేవరాజు, గోలి వెంకటరమణ, దేవయ్య, ప్రసాద్, సతీష్,అకునూరి బాలరాజు, అహ్మద్, మహేందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కబడ్డి క్రీడోత్సవాల రాష్ట్ర పరిశీలకులగా దేవత ప్రభాకర్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



మహబూబ్ నగర్ జిల్లాలో రాష్ట్ర స్థాయి కబడ్డీ క్రీడోత్సవాలలో నవంబర్ 3నుండి 5వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. జిల్లా కేంద్రంలోని కుసుమ రామయ్య పాఠశాలలో పిఈటిగా విధులు నిర్వహిస్తున్న దేవత ప్రభా కర్‌ను రాష్ట్ర పరిశీలకులుగా నియామకం చేసినట్లు ప్రభాకర్ తెలిపారు.నియామకం పట్ల పాఠశాలలోని ప్రధానోపాధ్యాయిలు మోతిలాల్ పలువురు ఉపాధ్యాయిలు మహేందర్ రెడ్డి, పాకాల శంకర్,కుమ్మరి మల్లేశం అభినందనలు తెలిపారు.

# మత్తు పదార్ధాలకు దూరంగా ఉండాలి

**-ఎస్సై శివకుమార్**

**-ముచ్చర్లలో పోలీసుల మీ కోసం**

గంభీరావుపేట, ప్రభాతవార్త:

మత్తు పదార్ధాలకు దూరంగా ఉండాలని ఎస్సై శివకుమార్ ప్రజలకు



పిలుపునిచ్చారు. మంగళవారం రాత్రి గంభీరావుపేట మండలం ముచ్చర్ల గ్రామంలో రోడ్డు నియంత్రణలో భాగంగా పోలీసులు మీ కోసం కార్యక్రమం నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడుపడం ద్వారా కలిగే అనార్ధాలను ప్రజలకు వివరించారు. వాహనం నిడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని కోరారు. చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వకుండా తల్లితుండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మద్యం సేవించి రోడ్డు ప్రమాదాల భారిన పడవద్దని సూచించారు. గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని తద్వారా దొంగతనాలను నియంత్రించవచ్చునని వివరించారు. అపరిచిత వ్యక్తులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామంలో ఏదైన సంఘటన జరిగిన వెంటనే వంద నంబర్‌కు డయల్ చేయాలని కోరారు. తక్షణం పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుంటారన్నారు. నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎఎస్సై శ్రీనివాస్‌రెడ్డి, హెడ్‌కానిస్టేబుల్ వీరయ్యతో పాటు పోలీస్ సిబ్బంది గ్రామస్థులు పాల్గొన్నారు.

# కేటీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



చేనేత వస్త్ర పరిశ్రమకు 10 హెచ్‌పిల నుండి 25 హెచ్‌పిల వరకు 50శాతం రాయితి అందించాలి పిఆర్‌సితో స్థానిక ఎమ్మెల్యే మాజి మంత్రి కేటిఆర్ చర్చిండంతో విద్యుత్ సంస్థ అందించడం జరిగిందని అన్నారు. కేటిఆర్ చర్చలతో రాయితి ప్రకటించడంతో కేటిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసుకోవడం జరిగిందని అన్నారు.సిరిసిల్ల కార్మికుల పక్షన ఒక రోజు ముందుగా వచ్చి పిఆర్‌సి సభలో అధికారులతో రెండు గంటల పాటు చర్చించి పరిశ్రమ సమస్యలను తెలిపి రాయితి పెంచడంలో ఎంతో కృషి చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి అండర్ 17 కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థినికి సన్మానం

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ మండలం నూకలమర్రి గ్రామానికి చెందిన పాలకుర్తి సుదీక్ష రాష్ట్ర స్థాయి అండర్ 17 కబడ్డీ పోటీలకు ఎంపికయింది. మంగళవారం నూకలమర్రి జడ్పీహెచ్‌ఎస్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆ గ్రామ నాయకులు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బూర సదానందం శాలువాతో సత్కరించి, సుదీక్షను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూకల మర్రి గ్రామం క్రీడలకు పెట్టింది పేరని అన్నారు. నూకలమర్రి గ్రామం నుంచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం ఎంతో గర్వంగా ఉందని చెప్పారు. ప్రధానోపాధ్యాయులు సదానందం మాట్లాడుతూ ఉన్నత విద్యతోపాటు క్రీడలలో రాణించాలని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.




# భూగర్భ జలాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



భూగర్భ జల శాఖ, రాజన్న సిరిసిల్ల ఆధ్వర్యంలో సహాయ వెల్ఫేర్ అసోసియేషన్ (ఎన్‌జివో) సమన్వయంతో తంగళ్ళపల్లి మండలం మండపల్లి ఆదర్శ పాఠశాల, కళాశాలలో భూగర్భ జలాల నిర్వహణ, అభివృద్ధిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో భూగర్భ జలాల ప్రాముఖ్యత, సంరక్షణ, నిర్వహణ, అభివృద్ధిపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా భూగర్భ జలాధికారి నరసింహులు, జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, నీటి పారుదల శాఖ అమరేందర్ రెడ్డి, అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ నర్సింహులు, అసిస్టెంట్ హైడ్రో జియాలజిస్ట్ ఎనగంటి రవీందర్, అసిస్టెంట్ హైడ్రాలజిస్ట్ ప్రవీణ్ కుమార్, ప్రిన్సిపల్ విఠల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులున్నారు.

# ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఆయుర్వేద దినోత్సవం

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండలం సారంపలిల తెలంగాణ గవర్నమెంట్ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా ఆయుర్వేద అవగాహన సదస్సు, హెల్త్ క్యాంప్‌ను మంగళవారం నిర్వహించారు. విద్యార్థులకు ఆయుర్వేదం, యోగాపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శకుంతల, వినోదా, డాక్టర్లు కల్యాణి, డాక్టర్ బ్యూలా కుమారి, మెడికల్ ఆఫీసర్ నీరటి తిరుపతి, ప్రవీణ్, మమతా, అఫ్రా, జబిన్, శ్రీనివాస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ పెద్ది రాజుల కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న మాజీ జడ్పిటిసి కోడి అంతయ్య

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



సిరిసిల్ల పట్టణంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పెద్దమ్మ పెద్ది రాజుల కల్యాణ మహోత్సవంలో మాజీ జడ్పిటిసి కోడి అంతయ్య పాల్గొని అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పట్టణ ముదిరాజ్ కులస్తులు అంతయ్యను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను విజయవంతం నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష - సమగ్ర కుటుంబ సర్వే నిర్వహణపై రివ్యూ**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మన జిల్లాలో చేపడుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే (సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే)ను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ద్వారా లక్షల మంది జీవితాల్లో మార్పు వస్తుందని అన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా సర్వే చేయాల్సిన ఇండ్లను గుర్తిస్తూ స్టిక్కర్ అంటించాలని, ప్రతి ఇంటికి నవంబర్ 2 నాటికి స్టిక్కర్ అంటించే కార్యక్రమం పూర్తి చేయాలని తెలిపారు. నవంబర్ 6 నుంచి 15 వరకు సర్వే ప్రక్రియ పూర్తయ్యే విధంగా ప్రణాళిక రూపొందించాలని అన్నారు. ప్రతి రోజూ 15 నుంచి 25 కుటుంబాల సర్వే జరిగేలా చూడాలని అన్నారు. నవంబర్ 10 నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ ప్రారంభించాలని, ఎన్యూమరేటర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు కలిసి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారని అన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ పెద్దపల్లి జిల్లాలో నవంబర్ 25 నాటికి ఆన్‌లైన్‌లో వివరాల నమోదుతో సహా పూర్తి చేయాలని, దీనికి అవసరమైన మ్యాన్ పవర్, లాప్టాప్ మొదలగు సామాగ్రి అందుబాటులోకి తెస్తామని తెలిపారు. పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్ ఈట్రెనింగ్ ప్రోగ్రాంపై పవర్ పాయింట్ ప్రజెంట్ చేశారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# నవంబర్ 6 నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ

**- సర్వేకు అవసరమైన అన్ని ఏర్పాట్లను కలెక్టర్లు పకడ్బందీగా పూర్తి చేయాలి**

**- సర్వే షెడ్యూల్‌పై విస్తృతంగా ప్రచారం నిర్వహించాలి**

**- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్కమల్లు**

**- సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన డిప్యూటీ సీఎం**





**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** నవంబర్ 6 నుంచి నిర్వహించే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పకడ్బందీగా చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు మదిర తహశీల్దార్ కార్యాలయం నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై సమీక్షించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు తయారు చేసిన ప్రణాళిక, సర్వే ఉద్దేశం, జిల్లా స్థాయిలో కలెక్టర్లు తీసుకోవాల్సిన చర్యలు మొదలగు అంశాలను ఉప ముఖ్యమంత్రి వివరించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే నిర్వహణ విధి విధానాలను క్యాబినెట్ సమావేశంలో చర్చించి ఆమోదించామని అన్నారు. ఈ సర్వేలో ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల వివరాలను సేకరిస్తామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఉన్నతమైన ఆలోచనతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేపడుతుందని అన్నారు. 150 కుటుంబాలకు ఒక ఎన్యూమరేటర్ ఉండేలా ఈబీ మ్యాప్‌లను అప్ డేట్ చేయాలని, ఎన్యూమరేటర్‌కు నిర్దిష్టమైన ఎన్యూమరేషన్ బ్లాక్ కేటాయించాలని, 10 ఈబీ బ్లాక్‌లకు డేటా సేకరణ పర్యవేక్షణకు సూపర్ వైజర్ ఉండాలని, సూపర్ వైజర్ 10శాతం ఇండ్లను ర్యాండంగా ఎంచుకొని డేటా వివరాలను తనిఖీ చేయాలని తెలిపారు. సర్వేకు అవసరమైన అన్ని ఏర్పాట్లను కలెక్టర్లు పకడ్బందీగా పూర్తి చేయాలని, సర్వే షెడ్యూల్‌పై విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని అన్నారు. సిఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ జిల్లా యంత్రాంగం సమన్వయంతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. సిద్దిపేట నుంచి పాల్గొన్న రాష్ట్ర బిసి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ చరిత్రలో నిలిచిపోయే ప్రక్రియ అవుతుందని అన్నారు. సర్వే నిర్వహణపై శాసన సభ తీర్మానం ప్రవేశ పెట్టి, క్యాబినెట్‌లో ఆమోదం పొంది సంబంధిత ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు. నల్గొండ నుంచి పాల్గొన్న రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సర్వే నిర్వహణ షెడ్యూల్ ప్రజలకు తెలిసేలా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. మంత్రి జూపల్లి కృష్ణా రావు మాట్లాడుతూ ఎన్యూమరేటర్‌లతో ఇంటింటి సర్వే నిర్వహించడం ఎంత ముఖ్యమో, ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి డాటా ఎంట్రీ వివరాలను ప్రాప్తి చేయడం అంతే ముఖ్యమని అన్నారు. అనంతరం ధాన్యం కొనుగోలుపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్షిస్తూ జిల్లాలో నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో వెంటనే ప్రారంభించాలని మంత్రి ఆదేశించారు. జిల్లాలో వచ్చే ధాన్యం దిగుబడి, అందుబాటులో ఉన్న గోడౌన్ సామర్థ్యం మేరకు అవసరమైతే ఇంటర్మీడియట గోడౌన్లను సిద్దం చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మండలాలలో మండల స్పెషల్ ఆఫీసర్ల ఆధ్వర్యంలో రేపు ఎన్యూమరేటర్స్, సూపర్ వైజర్లకు ట్రెనింగ్ ఇస్తామని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులున్నారు.

# రక్తదానం చేయడానికి అందరు ముందుకు రావాలి



**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**పోలీస్ అమరవీరుల సంస్మరణలో భాగంగా రక్తదాన శిబిరం**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా మంగళవారం ట్రాఫిక్ ట్రెనింగ్ ఇన్స్టిట్యూట్ మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రక్తదానం చేయడానికి పోలీస్ అధికారులు, సిబ్బందితో పాటు స్థానిక యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ మెగా రక్తదాన శిబిరం ద్వారా 50 యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరిగింది. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి సహకారంతో ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల సంస్మరణలో భాగంగా ప్రతి సంవత్సరం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. పోలీస్ అమరవీరులను ఎప్పటికీ మర్చిపోకుండా, నిత్యం గుర్తు చేసుకోవడానికి జిల్లాలో పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. పోలీసులు చేపడుతున్న ఇట్టి కార్యక్రమాలకు యువత నుండి అనూహ్య స్పందన రావడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడం ద్వారా తాజాగా శరీరంలోకి కొత్త రక్తం ఉత్పత్తి అయ్యి ఆరోగ్యంగా ఉంటామని సూచించారు. కావున ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ఆపదలోఉన్న వారి ప్రాణాలను కాపాడటానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ పోలీస్ అధికారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ భీంరావు, డిఎస్పీ రఘుచందర్, టౌన్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్, ఆర్ఐ వేణు, ఎస్సైలు, జిల్లా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సెక్రెటరీ మంచాల కృష్ణ, కార్యనిర్వాహక కమిటీ సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది, యువకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వం

**- ఎమ్మెల్యే చింతకుంట**

**ఎలిగేడు,ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చక రైతుల సంక్షేమం కోసం ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ సన్నవడ్లకు 500 బోనస్ అందిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతుల పక్షపాత ప్రభుత్వమని నిరూపించామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. మంగళవారం ఎలిగేడు మండలం ముప్పిరితోట, ధూళికట్ట గ్రామాల్లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి కొనుగోలు కేంద్రాలను ధూళికట్ట సింగిల్విండో చైర్మన్ పుల్లూరి వేణుగోపాల్‌రావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సన్న అమర్లు వేయాలని గతంలో కేసీఆర్ ప్రభుత్వం రైతులకు చెప్పి వరి ధాన్యాన్ని కొనుగోలు చేయలేదని విమర్శించారు. రైతుల సంక్షేమం కోసం కృషి చేయని టిఆర్ఎస్ ప్రభుత్వం రుణమాఫీ చేయలేదని కాంగ్రెస్ ప్రభుత్వం పై బురద చల్లుతున్నారన్నారు. నేను ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుండి ప్రతి సెంటర్లో గింజ కూడా కటింగ్ జరగకుండా రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నానన్నారు. ప్రజల ఆశీర్వాదం ఉన్నంతవరకు పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు.



ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్‌రెడ్డి, మాజీ సర్పంచులు వెంకటేశ్వర్‌రావు, పరశురాములుగౌడ్, పెద్దపల్లి దేవరాజు, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు సంతోష్‌రావు, జూలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గండు సంజీవ్, నాయకులు పుల్లారావు, రాజయ్యగౌడ్, కొమురయ్య, శంకరయ్య, లచ్చయ్య, శ్రీనివాసరావులతో పాటు ధూళికట్ట సహకార సంఘం సీఈవో రవీందర్‌రెడ్డిలు తదితరులు పాల్గొన్నారు.

# దీపావళి వేడుకలకు ముస్తాబైన శ్రీ మహాశక్తి దేవాలయం

**సమస్త భక్తులకు కొంగుబంగారంగా మారిన ఆలయం**

**మహిమాన్వి దివ్య క్షేత్రంలో అష్ట ఐశ్వర్య ప్రదాయినిగా శ్రీ మహాలక్ష్మి అమ్మవారు**



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త :** భారతీయ సంస్కృతికి అద్దం పట్టే దీపావళి పండుగ వేడుకలు కోసం కరంనగర్లోనీ శ్రీ మహాశక్తి ఆలయం సర్వాంగ సుదరంగా ముస్తాబయింది. మహిమాన్విత దివ్య క్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయంలోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని త్రికరణ శుద్ధిగా ఆరాధించే భక్తులకు కొంగు బంగారంగా మారింది. విజయాన్ని కోరేవారికి విజయలక్ష్మిగా, విద్యార్ధులకు విద్యాలక్ష్మిగా, ఐశ్వర్యాన్ని కోరి ఆరాధించే వారకి ధనలక్ష్మిగా, సమస్త కోరికలు నెరవేర్చే వరలక్ష్మిగా, అష్ట ఐశ్వర్య ప్రదాయినిగా శ్రీ మహాలక్ష్మి శ్రీ మహాలక్ష్మి అమ్మవారు ప్రసిద్ధికెక్కింది. శ్రీశ్రీశ్రీ విరూపాక్ష హంపి జగద్గురు వంకరాచార్య దివ్య ఆశీస్సులతో శ్రీ మహాశక్తి దేవాలయంలో దీపావళి మహోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడానికి ఆలయ నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు. మంగళవారంరోజు నుంచి దీపావళి మహోత్సవ వేడుకలు ప్రారంభమైన నేపథ్యంలో దేవాలయ ప్రాంగణాన్ని విద్యత్ దీపాలు, పూల అలంకరణతో కనువిందు చేసేలా ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. సాయంత్రం వేళ అమ్మవార్లకు నాణాలతో పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. నేడు ధన త్రయోదశి సందర్భంగా సాయంత్రం 6.30 గంటలకు అమ్మవార్లకు ఫల పంచామృతం, మంగళ ద్రవ్యాభిషేక కార్యక్రమాలు, గురువారం రోజున సరక చతుర్దశి దీపావళి పండగ సందర్భంగా ఉదయం ఏడు గంటలకు అమ్మవార్లకు ప్రత్యే అలంకరణ మహా హారతి, నవంబర్ ఒకటో తేదీ శుక్రవారం రోజున ఉదయం 9 గంటలకు లక్ష్మీ కుబేర హోమము, పూర్ణాహుతి, తీర్థ ప్రసాద వినియోగ కార్యక్రమాలను చేపట్టనున్నారు. హిందూ సంస్కృతికి అద్దం పట్టే దీపావళి పండుకను ఆశ్వీయుజ మహుళ చతుర్థిశి నాడు నరక చదుర్థి గానూ, అమావాస్యను దీపావళి పుణ్యదినంగా జరుపుకుంటున్నామని, ఈ రోజున శ్రీ మహాలక్ష్మి పూజ పరిపి, రాక్షసుల బాధలు తొలగిన ఆనందాన్ని వ్యక్తం చేయడానికి దీపాలంకరణ చేసి బాణాసంచా కాలుస్తున్నామని, సకల సంపదలకు నిలయమైన శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని నిష్టతో పూజించే వారకి సిరి సంపదలు సుఖసంతోషాలు చేకూరతాయని ఆలయ పండితులు తెలిపారు. దీపావళి పండుగనాడు శ్రీ మహాశక్తి దేవాలయ శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని పూజించి అనుగ్రహం పొందగలరని ఆలయ నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

# యస్‌జిఎఫ్ రాష్ట్ర స్థాయి ఆర్చరీ క్రీడలను ప్రారంభించిన సూడా చైర్మన్

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త :** యస్‌జిఎఫ్ రాష్ట్ర స్థాయి అండర్ 19 ఆర్చరీ క్రీడలను కొత్తపల్లి వద్ద గల తేజస్ అకాడమీలో సూడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల ద్వారా విద్యార్థులకు అనేక లాభాలు చేకూరుతాయని, విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ 68వ ఆర్చరీ క్రీడలు కరీంనగర్‌లో జరగడం సంతోషకరం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడల నిర్వహణ కన్వీనర్ మధు జాన్సన్, కొత్తపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ రుద్రరాజు, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు నందెల్లి మహిపాల్, తేజస్ డిఫెన్స్ అకాడమీ చైర్మన్ సతీష్ రావు, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి జగన్మోహన్ రెడ్డి, లక్ష్మయ్య, రాంబాబు, వేణు, కొరివి అరుణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రధాన రహదారి పక్కనే పడేసిన చెత్త

**దుర్గంధం వెదజల్లడంతో ఇబ్బందులు**

**పట్టించుకోని అధికారులు, పంచాయతీ కార్యదర్శి**

**మానకొండూర్, ప్రభాతవార్త :** మానకొండూర్ నుండి వేగురుపల్లికి వెళ్లే ప్రధాన రహదారి పక్కనే చెత్త పేర్కొనిపోయి సుమారు 20రోజులకు పైగా అవుతున్న చెత్తను తొలగించడం లేదని, దీంతో దుర్గంధం వెదజల్లుతుందని సంబంధిత అధికారులకు పలుమార్లు తెలిపిన ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. మండల కేంద్రంలోని పలు వీధుల్లో ,దళిత వాడల్లో కూడా ఎక్కడ పడేసిన చెత్త అక్కడే ఉండడం వలన దుర్వాసన వెదజల్లుతుందని, దోమలు వ్యాప్తి చెందుతున్నాయని వాపోతున్నారు. ప్రజా సమస్యలపట్ల అధికారులు ఇప్పటికైన స్పందించి వీధుల్లో పేరుకుపోయిన చెత్తను ఎప్పటికప్పుడు తొలగించే విధంగా తగు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



# హుజురాబాద్ మున్సిపల్ సర్వసభ్య సమావేశం

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాత వార్త:** హుజురాబాద్ పురపాలక సంఘంలోని కౌన్సిల్ సమావేశ మందిరం పురపాలక చైర్‌పర్సన్ గందె రాధిక అధ్యక్షతన సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ కౌన్సిల్ సమావేశం నందు మొత్తం 16 అంశములను ప్రస్తావించగా వాటిని పాలకవర్గం వాటిని ఆమోదించారు. అందులో భాగంగా 15వ ఆర్థిక సంఘం నిధుల రూ. 7,16,000 లతో పట్టణంలోని ప్రధాన రోడ్లపై గల సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ రిపేర్ చేయించుటకు రూ. 10,00,000 లతో ఇంటిగ్రేటేడ్ మార్కెట్ నుండి డిసిఎంఎస్ కాంప్లెక్స్ వరకు మురికి కాలువ నిర్మాణం చేపట్టుటకు నీటి సరఫరా నిర్వహణకు గాను రూ. 47,200 లతో చెడిపోయిన మోటార్లను రిపేర్ చేయుటకు, రూ. 75,953 బ్లీచింగ్ పౌడ్ కొనుగోలు చేయుటకు కౌన్సిలర్ ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో వైస్ చైర్ పర్సన్ కొలిపాక నిర్మల, కమీషనర్ ఎస్. సమ్మయ్య, గౌరవ వార్డు సభ్యులు ఇంచార్జీ మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ సాంబరాజు, టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్ అశ్విని గాంధీ, ఇంచార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ కిషన్ రావు, సీనియర్ సహాయకులు రషీద్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**బోర్నపల్లి వార్డు ప్రజలు ఆందోళన... చైర్‌పర్సన్ రాధిక చొరవతో ఆందోళన విరమణ**

బోర్నపల్లికి వెళ్ళే కాకతీయ కెనాల్ నుండి బోర్నపల్లి శివారు వరకు ఆర్ అండ్ బి రోడ్డు వెంట ఉన్న విద్యుత్ పోల్స్, ఎయిర్ వాల్స్, గేట్ వాల్స్, రోడ్డు వెంట ఉన్న చెట్ల పొదల ద్వారా రోడ్లపై వెళ్లే వాహనదారులకు, బాటసారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్న వెంటనే ఆ వాటిని సెట్ బాక్ చేయుటకు, గతంలో చిన్నపిల్లల మృతికి కారణమైన మొరం కుప్పలను తొలగించుటకు గాను బోర్నపల్లి వార్డు ప్రజలు కోరగా నేటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని మంగళవారం హుజురాబాద్ పురపాలక సంఘం పరిధీలోని బోర్నపల్లి ఏరియా 14, 24 వార్డుల ప్రజలు పురపాలక సంఘ కౌన్సిల్ హాల్ నందు ఆందోళన చేపట్టారు. ఈ విషయమై చైర్‌పర్సన్ గందె రాధిక ప్రత్యేక చొరవ తీసుకోని ఆందోళన చేపట్టిన వార్డు ప్రజలకు హామీ ఇస్తూ వెనువెంటనే వారి విన్నవించిన సమస్యలను పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వగా వార్డు ప్రజలు ఆందోళన విరమించారు. అదే విధంగా పాలకవర్గం వారు ఆమోదం తెలిపిన పనులను నిర్వర్తించే ఉద్యోగులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తునందున సంబంధిత ఉద్యోగులను జిల్లా కలెక్టర్ కి, గౌరవ కమీషనర్, డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ ఆడ్మిన్స్ట్రేషన్ హైదరాబాద్ కి సరెండర్ చేయుటకు పురపాలక చైర్ పర్సన్ గందె రాధిక కమీషనర్ ఆదేశించారు.









# యువ ఆవిష్కర్త శుభశ్రీని సన్మానించిన పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త :** తెలంగాణలోని కరీంనగర్ జిల్లాకు చెందిన యువ ఆవిష్కర్త శుభశ్రీ సాహు శాస్త్రీయ ఆవిష్కరణలలో సాధించిన అసాధారణ విజయాలకు హైదరాబాద్‌లోని పాఠశాల విద్యాశాఖ కార్యాలయంలో పాఠశాల విద్యాశాఖ కమీషనర్, డైరెక్టర్ ఇవి నరసింహారెడ్డి ఐఎఎస్ శుభశ్రీని ప్రత్యేకంగా సత్కరించారు. ఇటీల న్యూడిల్లీలో భారత ప్రభుత్వం సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం ప్రతిష్టాత్మక ఇన్‌స్పైర్ అవార్డు మనక్ జాతీయ అవార్డుతో సత్కరించింది. ఆమె న్యూడిల్లీలోని సిబిఎస్‌ఇ నేషనల్ స్కిల్ ఎక్స్‌పోలో పాల్గొని సిబిఎస్‌ఇ నేషనల్ ఎక్స్‌పో 2023 విజేతగా గౌరవించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి జనార్థన్‌రావు, జిల్లా సైన్స్ అధికారి జయపాల్ రెడ్డి శుభశ్రీని అభినందించారు. పాఠశాలల డైరెక్టర్ ప్రసూన, అనూకర్ రావు, రమణ, రాజేష్, వి.యు.యం. ప్రసాద్, వినోద్ రావు, హన్మంత రావు, ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ, గైడ్ టీచర్ లలిత్ మోహన్ సాహు శుభశ్రీని అభినంధించారు.

# ఉన్నత ప్రమాణాలతో బోధనను అందించండి

**ఉపకులపతిని కలిసిన డాక్టర్ బిఎన్‌రావు**



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త :** శాతవాహన యూన్సివర్సిటీకి సరికొత్త వైభవాన్ని తీసుకురావాలని.. ఇందుకోసం ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను విద్యార్థులకు అందించాలని డాక్టర్ బిఎస్‌రావు ఆకాంక్షించారు. మంగళవారం విశ్వవిద్యాలయంలో ఇటీవల బాధ్యతలు స్వీకరించిన వీసీ ఉమేష్ కుమార్‌ను డాక్టర్ బిఎన్ రావు మర్యాదపూర్వకంగా కలిశారు. అభినందనలు తలపడంతో పాటు యూనివర్సిటీలో ఉన్న సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని కోరుతూ పలు సమస్యల్ని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. న్యాక్ అక్రిడేషన్ వచ్చే విధంగా విద్యా ప్రమాణాలను పెంపొందించాలన్నారు. జాతీయ విద్యా విధానాన్ని పక్కాగా అమలు చేసే విధంగా ప్రణాళికలు తీసుకోవాలని ఆయన సూచించారు.

# ధాన్యం కొనుగోల్లలో ప్రభుత్వ కుట్ర దాగి ఉంది

**బోయినిపల్లి ప్రవీణ్ రావు**

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లాలో ఇప్పటివరకు కొనుగోలుఎ కేంద్రాలు అట్టహాసంగా ఎమ్మెల్యేలు ప్రారంభించిన్పటికీ ఇప్పటివరకు గింజ వరి ధాన్నాన్ని కూడా గోనుగోలు చేయకపోవడంలో కుట్ర దాగి ఉందని రైతుల అడ్డుకి పావు సేరు వ్యాపారులకు అమ్ముకునేలా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం లేదని బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు విమర్శించారు. జిల్లాలో కోతల సీజన్ మొదలై నెల రోజులు కావస్తున్న ఇంతవరకు ఒక్క గింజ కూడా కొనకపోవండం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. జిల్లా అధికారులు వెంటనే చర్య తీసుకొని దాన్యం కొనుగోలుకు మిల్లులను అలాట్మెంట్ చేయడం చేసి కొనుగోలు చేయాలని బోయినిపల్లి ప్రవీణ్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## విద్యుత్ చార్జీల పెంపు విరమనతో.. బిఆర్ఎస్ నాయకుల సంబరాలు..



జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వారికి విద్యుత్ భారం కొరకరాని కొయ్యగా మారుతుందని, విద్యుత్ చార్జీల పెంపు తగ్గించాలని ప్రజల తరుపున నిలబడి చార్జీల పెంచకుండా నిలువరించినందుకు రైతులతో పాటు నిరుపేద ప్రజలు, సింగిల్ విండో అధ్యక్షులు ఎడవెల్లి కొండాల్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్, సింగిల్‌విండో అధ్యక్షులు కొండాల్‌రెడ్డిలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యుత్ చార్జీల పేరిట 18,500 కోట్లు తెలంగాణ ప్రజలు, రైతులపై భారం వేయాలని చూసిందన్నారు. తెలంగాణ ప్రజలకు అన్యాయం జరుగుతే బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడు అండగా నిలుస్తుందన్నారు. ఇది తెలంగాణ పార్టీ విజయం కాదని, తెలంగాణ ప్రజల విజయమని శ్రీనివాస్ అన్నారు. అనంతరం ఒకరికొకరు స్వీట్లు పంచుకుని సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గందె రాధిక, పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్లు తాళ్లపల్లి శ్రీనివాస్, అపరాద ముత్యం రాజు, ముక్క రమేష్, కేసిరెడ్డి లావణ్య, సుశీలలతో పాటు నాయకులు ఇమ్రాన్, మైకిల్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలు హామీలు అమలు చేయాలి

### -- సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి



జమ్మికుంట, ప్రభాత వార్త: కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని, అమలు చేసే వరకు ప్రజల పక్షాన సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి అన్నారు. మంగళవారం సిపిఎం జమ్మికుంట మండల మూడవ మహాసభల సందర్భంగా మోత్కులగూడెం చౌరస్తా నుండి గాంధీ చౌక్ మీదుగా వర్తక సంఘం భవనం వరకు ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు. మహాసభల సూచికగా పార్టీ పతకాన్ని సీనియర్ నాయకులు కొప్పుల శంకర్ ఆవిష్కరించారు. అనంతరం ప్రతినిధుల సభ జరిగింది. ముందుగా ఇటీవల మృతి చెందిన పార్టీ ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి అమరవీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ మహాసభకు బాసిర సంపత్ రావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైనా వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ... ఎన్నికలకు ముందు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు అనేక హామీలు ఇచ్చి నేటికి అమలు చేయలేదన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తూ పేద, మధ్య తరగతి ప్రజల నడ్డి విరుస్తుందని, నిత్యవసర ధరలు విపరీతంగా పెంచిందని, ఇటీవల కేంద్ర ప్రభుత్వం నిత్యవసర వస్తువులపై టాక్సీలు పెంచడంతో నిత్యవసర వస్తువుల ధరలు అమాంతంగా పెరిగాయని అన్నారు. దేశభక్తి పేరుతో దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను నేషనల్ మోనిటేషన్ పైప్‌లైన్ పేరుతో ఆరు లక్షల కోట్ల విలువైన ఆస్తులను ప్రైవేట్ వ్యక్తులకు దారాదత్తం చేశారని అన్నారు. పెట్రోల్, డీజిల్ ధరలను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రాల హక్కులను నులిపేసే జమిలీ ఎన్నికలను తిరస్కరించాలని అన్నారు. దేశంలో మహిళలపై అత్యాచారాలు, హత్యలు, లైంగిక వేధింపులు పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధ్యయనం చేసి భవిష్యత్తు ఆందోళన పోరాట కార్యక్రమాలను రూపొందించుకోవాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ మహాసభలో జిల్లా కమిటి సభ్యులు శీలం అశోక్, జోన్ కమిటి సభ్యులు కొప్పుల శంకర్, జక్కుల రమేష్ యాదవ్, ఇల్లందకుంట ప్రజా సంఘాల కన్వీనర్ చెల్పూరి రాములు, మండల నాయకులు రావుల ఓదెలు, భైరం సమ్మయ్య, గడ్డం శోభన్, వడ్లూరి కిషోర్, చల్ల కుమార్, రామస్వామి, క్రాంతి, ఖలీల్ పాషా, ప్రసాద్, పోచయ్య, కిరణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## టిజిఎస్‌పి కానిస్టేబుల్స్ పై సస్పెన్షన్ వేటు ఎత్తివేయాలి

### -- జెడిఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి



హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త: రాష్ట్ర వ్యాప్తంగా టిజిఎస్‌పి కానిస్టేబుల్స్ వారి హక్కుల కోసం నిరసన తెలిపే క్రమంలో ప్రభుత్వం కొన్ని చోట్ల అరెస్టులు కొంత మంది కానిస్టేబుల్స్ పై సస్పెన్షన్ వేటు వేయడం అత్యంత బాధాకరమని జనతాదళ్ (సెక్యులర్) పార్టీ జెడిఎస్ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి అన్నారు. మంగళవారం హుజూరాబాద్ పట్టణంలో మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా బెటాలియన్ కానిస్టేబుల్స్ తో పాటు వారి కుటుంబ సభ్యులు నిరసన తెలుపుతున్న క్రమంలో ప్రభుత్వం కొంత మంది కానిస్టేబుల్స్ పై సస్పెన్షన్ వేటువేయడం బాధాకరమని, వారి కుటుంబ సభ్యులు, వారు చేస్తున్న ఆందోళనను ప్రభుత్వం వారి ఆవేదనగా గుర్తించాలని అన్నారు. తమిళనాడు కర్ణాటక రాష్ట్రాల్లో అవలంభిస్తున్న ఏక్ పోలీస్ విధానాన్ని తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయాలని రాష్ట్ర చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి డిజిపి ని, సిఎం రేవంత్ రెడ్డి ని వాసు కోరారు. శాంతి భద్రతల విభాగంలో భాగమైన స్పెషల్ పోలీస్ బెటాలియన్ కానిస్టేబుల్స్ కు గతంలో మాదిరిగా ప్రభుత్వం రికార్డ్ పర్మిషన్ కింద సుమారు నాలుగు రోజుల వెసులుబాటు కల్పించడం ద్వారా కానిస్టేబుళ్ళు కుటుంబ సభ్యులతో గడిపే వారని, వారి బాగోగులు చూసుకునే అవకాశం ఉండేదని వాసు గుర్తు చేశారు. పాత విధానాన్నే ప్రభుత్వం కొనసాగించి వారికున్న సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి సీనియర్ నాయకులు సంధ్యేల వెంకన్న, మారముల్లా కిరణ్, మొలుగు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొదురుపాక లో రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్



బోయినిపల్లి, ప్రభాత వార్త: బోయినిపల్లి మండలం కొదురుపాక రైతు వేదికలో మంగళవారం పత్తి, వరి పంట కోత సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి యాసంగి కాలంలో మొక్కజొన్న పంట సాగులోని మెలకువలను గురించి, సాగు అనుభవాలను గూర్చి రైతులు, శాస్త్రవేత్తలు చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారిణి కెఆర్ లత ఆయిల్ ఫామ్ పంట యాజమాన్య పద్ధతుల గురించి, పంట సాగుకు ప్రభుత్వం అందించే సబ్సిడీ గురించి రైతులకి వివరించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ వ్యవసాయ సహాయ సంచాలకులు జె. రామారావు, వేములవాడ డివిజన్ ఉద్యాన అధికారి లోకేష్, మండల వ్యవసాయ అధికారిణి కె. ప్రణీత, వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీదేవి, రవళి, లక్ష్మణ్, అనూష లు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త



## ఆర్యవైశ్య మహాసభ హన్మకొండ జిల్లా అధ్యక్షునిగా తోట సురేష్



కమలాపూర్, ప్రభాత వార్త: హన్మకొండ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడిగా కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామానికి చెందిన తోట సురేష్ ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లాల పునర్వ్యవస్థీకరణ తర్వాత హన్మకొండ జిల్లాలో తొలిసారి ఎన్నికలు జరిగాయి. ఇందులో ఐదుగురు సభ్యులు నామినేషన్లు దాఖలు చేశారు. ఉప్పల్ గ్రామానికి చెందిన తోట సురేష్ హన్మకొండ జిల్లా అధ్యక్ష పదవిని దక్కించుకున్నారు. ఈ సందర్భంగా మొదటిసారిగా కమలాపూర్ మండలం హన్మకొండ జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తూ సంతోషాన్ని బాధ్యతను తెచ్చిపెట్టిందని సురేష్ అన్నారు. ఆర్యవైశ్యుల హక్కుల కోసం పోరాడతాను, సంఘ సభ్యులకు కష్టసుఖాల్లో అండగా ఉంటానని, ఈ అవకాశం కల్పించిన హన్మకొండ జిల్లా ఆర్యవైశ్య కుటుంబానికి, రాష్ట్ర నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

## డిఎస్ఏ జోక్యం తర్వాత ఉప్పల్ బాలికల హస్టల్ అధికారిక తనిఖీ చేసిన జిల్లా ఎస్సీడిడి శ్రీలత

కమలాపూర్, ప్రభాత వార్త:




హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామంలో సోమవారం శిథిలావస్థలో ఉన్న బాలికల సంక్షేమ వసతి గృహాన్ని డెమొక్రటిక్ స్టూడెంట్ అసోసియేషన్ (డిఎస్ఏ) నాయకులు సందర్శించారు. హాస్టల్ పరిస్థితి దయనీయంగా ఉండడంతో దానిని పునర్నిర్మించాలని డిమాండ్ చేశారు.

### -- అధికారిక స్పందన...

వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ తమ ఆదేశాల మేరకు ఎస్సీడిడి శ్రీలత సహా అధికారులు మంగళవారం హాస్టల్ ను పరిశీలించారు. అధికారులు నిర్మాణ సాధ్యతను అంచనా వేశారు. హాస్టల్ పరిస్థితి అధికారులు కలెక్టర్ కు నివేదికను సిఫార్సు చేస్తారని ఎస్సీడిడి శ్రీలత తెలిపారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ ఎస్‌డబ్ల్యూఓ కృష్ణ, సాంఘిక సంక్షేమ హాస్టల్ వార్డెన్ రేచల్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డ్‌కు నాలుగు రోజులు సెలవులు

### -- మార్కెట్ కార్యదర్శి ఆర్. మల్లేశం



జమ్మికుంట, ప్రభాత వార్త: జమ్మికుంట మార్కెట్ యార్డుకు వరుసగా నాలుగు రోజులు సెలవు ఉంటుందని జమ్మికుంట ఉన్నత శ్రేణి కార్యదర్శి ఆర్. మల్లేశం అన్నారు. దీపావళి పండుగ సందర్భంగా ఈనెల 31న అమావాస్య సందర్భంగా నవంబర్ 1న, నవంబర్ 2న శనివారం వారాంతపు సెలవు, నవంబర్ 3న ఆదివారం సాధారణ సెలవు ప్రకటించినట్లు తిరిగి నవంబర్ 4 సోమవారం మార్కెట్ పున: ప్రారంభం అవుతుందని రైతులు, వ్యాపారులు, హమాలీ కార్మికులు దడువాయి గమనించాలని మార్కెట్ కార్యదర్శి ఆర్. మల్లేశం తెలిపారు. రైతులు గమనించి తమ వ్యవసాయ ఉత్పత్తులను సోమవారం మార్కెట్ యార్డుకు తీసుకురావాలని ఆయన సూచించారు.

# తోటి కార్మికుని కుటుంబానికి అండగా నిలిచిన ఓసిపి 1 కార్మికులు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 3 ఓసిపి 1లో ఈపి ఆపరేటర్‌గా పని చేస్తూ గత నెల అనారోగ్యంతో మరణించిన ఎండి.సాదిక్ కుటుంబానికి తోటి కార్మికులు అండగా నిలిచారు. ఈ మేరకు మంగళవారం రూ.1.37,700 రూపాయల ఆర్థిక సహాయం అందించారు. 40 సంవత్సరాల చిన్న వయస్సులోనే ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ వ్యాధితో మూడు సంవత్సరాల నుంచి వైద్యం కోసం తిరుగుతూ, ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న పరిస్థితిని గమనించి, తోటి కార్మికుడు సాదిక్ కుటుంబానికి ఆసరాగా ఉండాలని నిర్ణయించుకున్న ఏఐటియుసి కేంద్ర కమిటీ నాయకులు గద్దం తిరుపతి యాదవ్, ఏఐటియుసి ఫిట్ కార్యదర్శి డిటి రావు, హెచ్ఎంఎస్ నాయకులు బొడిగం మల్లారెడ్డి చెరి ఐదు వేలు ప్రకటించి, మిగతా కార్మికులను కోరగా వసూలు చేసిన మొత్తం 1,37,700 రూపాయలను వారి కుటుంబానికి అందజేసే లోపు చనిపోయాడని, వారి అంత్యక్రియలు వారి సొంత ఊరు గుంటూరు జిల్లా బాపట్లలో జరిపి వారి నివాస గృహం యైటింక్లయిన్‌కాలనీకి తిరిగి రాగా, సోమవారం రాత్రి వారి కుటుంబాన్ని పరామర్శించి, వారి తల్లి షేక్ మెహబూబి, సతీమణి షేక్ మెహరాజ్ బుబిన్, కుమారుడు షేక్ తౌఫిక్, కూతురు షేక్ ముస్కాన్లకు వసూలు చేసిన మొత్తాన్ని అందజేసి, అండగా ఉంటామని కుటుంబానికి ధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గద్దం తిరుపతి యాదవ్, కె.మల్లేష్ యాదవ్, బొడిగం మల్లారెడ్డి, ఎం.మురళీధరన్, ఎం.చంద్రమౌళి, కె.వీరయ్య, పూదరి ఒదయ్య, కె.రవీందర్, ఎస్‌కె.మీరా తదితరులున్నారు.

# రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌కు మహర్దశ

**- కాంగ్రెస్ నగర అధ్యక్షుడు బొంతల రాజేష్ - గాంధీ నగర్‌లో నూతన రోడ్డు పనులు ప్రారంభం**

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ నేతృత్వంలో రామగుండం కార్పొరేషన్‌కు మహర్దశ రానుందని కాంగ్రెస్ నగర అధ్యక్షుడు బొంతల రాజేష్ అన్నారు. రామగుండం కార్పొరేషన్ 40వ డివిజన్ గాంధీ నగర్‌లో స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ ద్వారా ఐదు లక్షల రూపాయలతో రోడ్డు నిర్మాణం పనులు మంగళవారం చేపట్టారు. ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ నగర అధ్యక్షుడు బొంతల రాజేష్, పట్టణ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్, కార్పొరేటర్ ఎండి.ముస్తాఫా, బిసి విభాగం కార్పొరేషన్ అధ్యక్షుడు గట్ల రమేష్ హాజరై పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రామగుండం నియోజక వర్గంకు పూర్వ వైభవం తీసుకు రావడానికి ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అహర్నిషలు కృషి చేస్తున్నారని అన్నారు. అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌కు సహకరించాలని వారు కోరారు. అనంతరం డివిజన్ అధ్యక్షుడు దూళికట్ట సతీష్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో 40వ డివిజన్ కాంగ్రెస్ బిసి సెల్ అధ్యక్షుడు జడల శ్రీనివాస్, మహిళా అధ్యక్షురాలు దాసరి అంజలి, నాయకులు బుంగ ఉమేష్ కుమార్, దూళికట్ట కుమార్, లెక్కల రామకృష్ణ, డివిజన్ పెద్దలు రేణిగుంట్ల రాజయ్య, రాసం రాజయ్య, సమత, కాంట్రాక్టర్లు విశ్వతేజ, ప్రతాప్ రెడ్డి, మున్సిపల్ లైన్ ఇన్స్పెక్టర్ లింగన్న తదితరులున్నారు.

# నిత్యం రైతుల ముఖాల్లో ఆనందం వెల్లివిరియాలి

- **ఎంతకాలం ఎమ్మెల్యేగా ఉంచుతారో అంతకాలం వడ్ల కటింగ్ ఉండదు**
- **గత బిఆర్ఎస్ ప్రభుత్వం పెద్దలు రైతులను నిలువ దోపి చేశారు**
- **కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వం**
- **పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు**



జూలపల్లి, ప్రభాతవార్త :

జూలపల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్లో, వడ్కాపూర్, కాచాపూర్, కుమ్మరికుంట, కోనారావుపేట గ్రామాల్లో మంగళవారం రోజున ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులతో, వ్యవసాయశాఖ అధికారులతో కలిసి ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణారావు మాట్లాడుతూ మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం మాట ప్రకారం ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేసి ఘనత కాంగ్రెస్ పార్టీదే అని అన్నారు. అలాగే రైతన్నలకు పంటల పెట్టుబడికి రుణాలు ఇప్పిస్తున్నట్టు చెప్పారు. టెక్నికల్ ఇబ్బందుల వల్ల మిగిలిన కొంతమంది రైతులకు త్వరలోనే రుణమాఫీ చేస్తామన్నారు. సన్నవడ్లు వేయాలని గతంలో కేసీఆర్ ప్రభుత్వం రైతులకు చెప్పి వాటిని కొనుగోలు చేయకుండా మోసం చేశారని ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. కానీ సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చిన మేరకు సన్న వడ్లను కొనుగోలు చేయడమే కాకుండా వాటికి క్వింటాలుకు రూ.5 వందల బోనస్ అందిస్తున్నదని చెప్పారు. ఏనాడు రైతుల సంక్షేమానికి పాటుపడని, రుణమాఫీ చేయని బిఆర్ఎస్ లీడర్లు కాంగ్రెస్ ప్రభుత్వంపై బురద జల్లడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. పెద్దపల్లి నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలోనూ ప్రతి కొనుగోలు సెంటర్ లోనూ వడ్ల కటింగ్ లేకుండా తాను ఎమ్మెల్యే అయినప్పటి నుండి కొనుగోల్లు జరుపుతున్నట్లు చెప్పారు. రైతులు ఎంతకాలం తనకు తమ ఆశీర్వాదాలు అందిస్తారో అంతకాలం వడ్ల కటింగ్ అనేది ఉండదని స్పష్టం చేశారు. నిత్యం రైతుల కోసం పనిచేసే రైతు ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. రైతుల కోసం తాము ఎంత సాధ్యమైతే అంతవరకు పనిచేస్తానని, వారి కళ్ళలో ఆనందం, ముఖాల్లో చిరునవ్వు చూడడం తన జీవిత లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో జూలపల్లి మార్కెట్ చైర్మన్ గండు సంజీవ్, ధూళికట్ట సింగిల్ విండో చైర్మన్ పుల్లూరి వేణుగోపాల్‌రావు, డైరెక్టర్లు, మాజీ జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్, కాంగ్రెస్ నాయకులు లోక జలపతిరెడ్డి, మాజీ సర్పంచ్ దారబోయిన నర్సింగ్ యాదవ్, కొమ్ము పోచాలు, సీఈవోలు ధూళికట్ట సీఈవో రవీందర్‌రెడ్డి, జూలపల్లి సీఈవో సురేష్, ఏఎంసీ సెక్రటరీ సయ్యద్ అహ్మద్, సిరికొండ కొమురయ్య, గొట్టేముక్కల రవీందర్‌రెడ్డి, బండి స్వామి, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, రైతులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం ఎమ్మెల్యేను సన్మానించిన నాయకులు

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌ను గోదావరిఖనిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు గుండేటి రాజేష్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు మంగళవారం శాలువా కప్పి, పూలబొకే అందజేసి సన్మానించారు. రామగుండం నగర పాలక సంస్థతోపాటు పెద్దపల్లి, మంథని, సుల్తానాబాద్ మున్సిపాలిటీలు, 198 గ్రామాలు విలీనం చేస్తూ రామగుండం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (రుడా) ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వంతో జీవో నెంబర్ 165 జారీ చేయించినందుకు ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు వారు అభినందనలు తెలిపారు. పట్టు వదలని విక్రమార్కుడిలా రామగుండం అభివృద్ధి కోసం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ పని చేస్తున్నారని, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ విజ్ఞప్తి మేరకు స్పందించి రుడా ఏర్పాటుకు జీవో 165 జారీ చేసిన ప్రభుత్వానికి, సిఎం రేవంత్ రెడ్డికి, డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్కకు, రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు, కృషి చేసిన రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



# పెద్దపల్లి వార్త



పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపూర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ

## 45 మంది కెజిబివి విద్యార్థినీల డిశ్చార్జ్

**- నలుగురు విద్యార్థులను కరీంనగర్‌కు తరలింపు**

పెద్దపల్లి, ప్రభాతవార్త.

ముత్తారం మండలంలోని కస్తూర్బా పాఠశాల హాస్టల్ నుంచి ఫుడ్ పాయిజన్‌తో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులలో 45 మంది విద్యార్థులను డిశ్చార్జ్ చేసినట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీధర్ తెలిపారు. వచ్చిన పిల్లలలో నలుగురు విద్యార్థినీలు దగ్గుతో ఇబ్బంది రావడంతో కరీంనగర్ ఆసుపత్రికి తరలించామని, కరీంనగర్‌కు పంపించిన పిల్లలు ఉదయం వరకు బాగానే ఉన్నారని, బ్రేక్‌ఫాస్ట్ చేశారని, రేవతి, సునీత, రక్షితలకు మళ్లీ దగ్గు ఎక్కువ కావటంతో కలెక్టర్ ఆదేశాల మేరకు ఇంకా మెరుగైన వైద్యం అందించడానికి హైదరాబాద్ అపోలోకు తరలించామని పేర్కొన్నారు.

## నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం కార్పొరేషన్ పరిధిలోని దుర్గానగర్ లే అవుట్ రెసిడెన్షియల్ ప్లాట్ అండ్ ప్లాట్స్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం సోమవారం రాత్రి దుర్గానగర్‌లో జరిగింది. నూతన కమిటీ అధ్యక్షులుగా తూముల రాజేశ్వర్ రావు, ప్రధాన కార్యదర్శిగా జక్కుల నారాయణ, కోశాధికారిగా పోకల ఆంజనేయులు, గౌరవ అధ్యక్షులుగా పిఎస్ అమరేందర్, ముఖ్య సలహాదారులుగా మంథని సంపత్, బాలసాని స్వామి గౌడ్, బంక రామస్వామి, తూముల అశోక్ రావులతోపాటు ఉపాధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు తదితరులతో ప్రమాణ స్వీకారం చేయించారు. దుర్గానగర్ కాలనీని అభివృద్ధి పరుస్తూ మరింత గుర్తింపు తీసుకు వచ్చేందుకు కృషి చేస్తానని అధ్యక్షులు తూముల రాజేశ్వర రావు కాలనీవాసులకు తెలిపారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

## త్వరలోనే పెన్షన్ బకాయిల చెల్లింపులు

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి రిటైర్డు కార్మికులకు 11వ వేజ్ బోర్డు ద్వారా పెరిగిన పెన్షన్ బకాయిలు త్వరలోనే చెల్లింపులు జరుగుతాయని సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు దండం రాంచందర్ రావు, ప్రధాన కార్యదర్శి భూపల్లి బానయ్య, ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్‌లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సింగరేణిలో పని చేసి రిటైర్డు అయిన కార్మికులకు, ఉద్యోగులకు 2021 జూలై నుంచి అమలు కాబడిన 11వ వేజ్‌బోర్డు ప్రకారం బేసిక్‌పై రివైజ్డ్ పెన్షన్ లెక్కించి బకాయిల చెల్లింపులో తీవ్ర జాప్యం ఏర్పడి రిటైర్డు కార్మికులు తీవ్ర నిరాశతో ఉన్నారని, గత కొన్ని మాసాలుగా గుర్తింపు సంఘం ఏఐటియుసి, సిఎంపిఎఫ్ అధికారులను రిటైర్డు ఎంప్లాయిస్ పెన్షన్ ఏరియర్స్, పెన్షన్ రివైజ్ చేయాలని అడుగగా, సిఎంపిఎఫ్ అధికారులు స్పందిస్తూ త్వరలోనే సింగరేణి నుంచి ఇంత వరకు వచ్చి క్లెయిమ్స్ ప్రకారం అతి త్వరలోనే చెల్లింపులు జరుగుతాయని సిఎంపిఎఫ అధికారులు, వేజ్‌బోర్డు సభ్యులు, ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమిరాజ్‌కుమార్‌లు తెలిపారని, ఇందుకు కృషి చేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. యాజమాన్యం వెంటనే మిగతా రిటైర్డు ఎంప్లాయిస్ వివరాలు సిఎంపిఎఫ్ అధికారులకు పంపించి, రిటైర్డు ఎంప్లాయిస్‌కు పెన్షన్ రివైజ్ చేయడంతోపాటు ఏరియర్స్ చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.

# చొప్పదండి వార్త



## ఘనంగా అయుర్వేద దినోత్సవం

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రంలో ఆయుర్వేద దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంపిడిఓ వేణు గోపాల్‌రావు అయూష్ డా. ప్రేమ్‌సాగర్‌లు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయుర్వేద వైద్యం వలన సైడ్ ఎఫెక్టులు ఉండవని ప్రజలు అనారోగ్య బారిన పడకుండా ఆయుష్ మందులను సూచించారు. ఈ కార్య క్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రమాదేవి, అంగన్‌వాడి ఉపాధ్యాయులు లక్ష్మి, శైలజ, అమృత, మనిషా, సరోజన, తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని రాగంపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కల్లెం సదాశివరెడ్డి తల్లి మృతి చెందగా చొప్పదండి మాజీ శాసన సభ్యులు సుంకె రవిశంకర్ వారిని పరామర్శించి శ్రద్దాంజలి ఘటించారు. మనోధైర్యంతో ఉండాలని సూచించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ఇప్పనపల్లి సాంబయ్య, మాజీ మార్కెట్ కమిటి చైర్మెన్ గడ్డం చుక్కారెడ్డి పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఆర్‌జిపి సభ్యులుగా వెల్మ మల్లారెడ్డి

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి సింగిల్ విండో చైర్మెన్‌వెల్మ మల్లారెడ్డి చైర్మెన్ ఆర్‌జిపి సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు క్రిబ్‌కో ఎరువుల కంపని 10వ ఆర్‌జిపి సభ్యులుగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా సహకార సంఘాల చైర్మెన్లను 5గురిని సభ్యులుగా ఎన్నుకున్నారు. వీరిలో గంబీరావుపేట సింగిల్ విండో చైర్మెన్ కొండూరి రవీందర్‌రావు, పొరండ్ల చైర్మెన్ సింగిరెడ్డి స్వామిరెడ్డి, అల్మాస్‌పూర్ చైర్మెన్ ఉచ్చిడి మోహన్‌రెడ్డి, చొప్పదండి చైర్మెన్ వెల్మ మల్లారెడ్డి, కల్లెడ చైర్మెన్ అన్నమనేని సందీప్‌రావులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సభ్యులను క్రిబ్‌కో స్టేట్ మార్కెట్ మేనేజర్ రామక్రిష్ణయ్య అభినందించారు.

## చందూరు ఇంచార్జ్ ఆర్డీవోగా శ్రీదేవి

చండూరు రూరల్,29అక్టోబర్,ప్రభాతవార్త:

చండూరు రెవెన్యూ డివిజన్ ఇంచార్జ్ ఆర్డీవోగా వి.శ్రీదేవి మంగళవారం బాధ్యతలు స్వీక రించారు. పులిచింతల ప్రాజెక్టు భూ సేకరణ విభాగంలో సహాయ కలెక్టర్‌గా పని చేసునతన్న ఈమె ఆర్డీవోగా ఇంచార్జ్ బాధ్య తలపై ఇక్కడకు వచ్చారు.చండూరు ఆర్డీవోగా పని చేసిన సుబ్రమణ్యం వనపర్తి రెవెన్యూ డివిజన్‌కు ఆర్డీవోగా బదిలీపై వెళ్లారు.

## విప్, మంత్రి, సీఎం చిత్ర పటాలకు పాలాభిషేకం

పెగడపల్లి అక్టోబర్ 29, ప్రభాతవార్త :



మండలంలోని కీచులాటపల్లి గ్రామం నుండి ధర్మారం మండలం మల్లాపూర్ జాతీయ రహదారి వరకు నూతన రహదారికికై నిధులు రూ.20 కోట్లు నిధులు మంజూరు చేసిన ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, మంత్రి సీతక్క, సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటాలకు నాయకులు మంగళవారం కీచులాటపల్లిలో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములుగౌడ్, నాయకులు సంది మల్లారెడ్డి, చాట్ల విజయభాస్కర్, కడారి తిరుపతి, ఇస్లావత్ రవినాయక్, ఎలగొండ కృష్ణహరి, రవి, చెట్ల కిషన్, కట్ల శ్రీనివాస్, బొడ్డు రమేష్, లింగంపెల్లి మహేష్, నరేంధర్, ఇరుగురాల దుర్గయ్య, శ్యాంసుందర్ రెడ్డి, నర్సింహులు, మంద శ్రీనివాస్, తిరుపతి నాయక్, తడగొండ తిరుపతి, వంశీధర్ రావు, దీకొండ అజేయ్ తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా యువకులు రక్త దానం

పెగడపల్లి అక్టోబర్ 29, ప్రభాతవార్త :



పెగడపల్లి మండల ఎస్ఐ రవికిరణ్ అధ్వర్యంలో అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా యువకులు రక్త దానం చేశారు. జగిత్యాల జిల్లాలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో పెగడపల్లి మండల వివిధ గ్రామాలకు చెందిన యువకులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. రక్తదానం చేసిన యువకులను పెగడపల్లి ఎస్ఐ రవి కిరన్ అభినంధించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ సంపత్, యూత్ నాయకులు దీకొండ మహేంధర్, కుంచె రాజేంధర్ తదితరులు ఉన్నారు.

## యువత భక్తి శ్రద్ధలు అలవరచుకోవాలి

-ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి



**పెద్దవూర, అక్టోబర్ 29 ప్రభాతవార్త:** యువత భక్తి శ్రద్ధలు అలవర్చుకోవాలని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కొత్తలూరు గ్రామంలో కాంగ్రెస్ నాయకులు నులక సిద్దార్థరెడ్డి ఆహ్వానం మేరకు ఆయన నివాసంలో మధ్యాహ్నం అయ్యప్ప స్వాములతో కలిసి బిక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఉన్నటు వంటి యువత , పెద్దలు స్వామివారి మాలలు ధరించి భక్తిశ్రద్ధలతో పూజలు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. భగవంతుని ప్రార్థించడం వల్ల ఆయురారోగ్యాలు క్షేమంగా ఉంటాయన్నారు. ఆయన వెంట మాజీ జడ్పీవైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, హాలియా మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి, నులక నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ నులక శోభరమణారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొట్టే రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పోరాటానికి తలొగ్గిన కాంగ్రెస్

– మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్



**చొప్పదండి ప్రభాతవార్త:** విద్యుత్ చార్జీల పెంపుపై బిఆర్ఎస్ చేసిన పోరాటానికి కాంగ్రెస్ ప్రభుత్వం తలొగ్గిందని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపైన వేయలనుకున్న 18500 విద్యుత్ చార్జీల బారాన్ని ప్రభుత్వం ప్రజలపై వేయాలనుకుందని అన్నారు. పది సంవత్సరాలలో ఏనాడు బిఆర్ఎస్‌ప్రభుత్వం చార్జీలు పెంచ లేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే 18500 కోట్ల రూపాయల విద్యుత్ చార్జీల పెంపు ప్రతిపాదనాలను ప్రభుత్వం చేస్తే ప్రధాన ప్రతిపక్షంగా వాటిని వ్యతిరేకించాలని పబ్లిక్ హియ రింగ్‌లో కెటిఆర్ పాల్గొని ఇఆర్‌సిని ఒప్పించారని అన్నారు. రాష్ట్ర ప్రజలపైన అడ్డగోలుగా విద్యుత్ చార్జీలు పెంచాలని ప్రభుత్వం చేసేప్రయత్నాన్ని సరైన పద్దతిలో శాస్త్రీయంగా ఇఆర్‌సి ముందు ఉంచడంతో విజయం సాధించమని అన్నారు. ప్రజలపైన విద్యుత్ బారం మోపకుండా ప్రజల పక్షాన నిలిచిన ఇఆర్‌సికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## జాతీయ స్థాయి అవార్డు అందుకున్న గొల్లపల్లి నరేష్

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని భూపాలపట్నం గ్రామానికి చెందిన సామాజిక సేవకుడు లయన్స్ క్లబ్ ఉపాధ్యాక్షులు బ్లెడ్ డోనేషన్ మోటివేటర్ గొల్లపల్లి నరేష్ చేసిన పలు సేవ కార్యక్రమాలను గుర్తించి జాతీయ స్థాయిలో యంగ్ ఇండియా సేవా పురస్కార్ – 2024 ను ప్రధానం చేశారు. దీనిని యంగ్ ఇండియా బ్లెడ్ డోనర్స్ క్లబ్ ఆద్వర్యంలో హైద్రాబాద్‌లోని పోట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయంలో ఆర్‌టిసి సిఎండి సజ్జనర్, క్లబ్ అద్యక్షులు బాలు అందజేశారు. ఈ సందర్బంగా అవార్డు గ్రహీత గొల్లపల్లి నరేష్ మట్లాడుతూ అవార్డు రావడం అనందంగా ఉందని మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలను చెపడుతానని అన్నారు.

## టిఎస్ యుటిఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

చింతపల్లి,29అక్టోబర్,ప్రభాతవార్త:

టిఎస్ యుటిఎఫ్ మండల మహాసభలు మండల అధ్యక్షడు జింకల సత్యనారాయణ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు.ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కోశాధికారి నర్ర శేఖర్‌రెడ్డి,జిల్లా కార్యదర్శి గ్యార నరసింహులు హాజరై విద్యారంగ సమస్యలపై చర్చించారు. రెండవసారి ఎమ్మెల్సీ అభ్యర్థిగా అలుగుబెల్లి నర్సిరెడ్డిని గెలిపించుకోవాలని కోరారు. , ప్రధాన కార్యదర్శిగా ముసుగు ఆనంద్‌బాబు (మండల ప్రాథమిక పాఠశాల మల్లారెడ్డిపల్లి) ఉపాధ్యక్షులు వెంకటేశం, ఉపాధ్యక్షురాలు స్వర్ణకుమారి, కోశాధికారి ఇరిగి స్వామి, ఎఫ్‌డబ్ల్యూఎఫ్ కన్వీనర్ మోహన్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీరాములు, హనుమంతు, వెంకటేష్, కొండలు, చంద్రయ్య, ఉపాద్యాయిని ఉపాద్యాయులు, టిఎస్ యుటిఎఫ్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తున్నాం

**- మున్సిపల్ సాధారణ సమావేశంలో చైర్ పర్సన్ మాధవి**

వేములవాడ, ప్రభాతవార్త.

పట్టణ అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నామని మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి రాజు అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం చైర్ పర్సన్ అధ్యక్షతన సాధారణ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 34 అంశాలకు సంబంధించిన బిల్లు సభ్యుల సహకారంతో ఆమోదం పొందింది. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాధవిమాట్లాడుతూ మిషన్ భగీరథ ద్వారా అందించే తాగునీరు మురికిగా రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. మున్సిపల్ విలీన వార్డులలో అభివృద్ధి పనులపై అదేవిధంగా శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. గత ఐదు సంవత్సరాలుగా మున్సిపల్‌లోని అన్ని వార్డులలో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామని తెలిపారు. ఈ సమావేశంలో కమిషనర్ సంపత్ రెడ్డి, వైస్ చైర్మన్ మహేష్, పాలక వర్గ సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




# విధులను బాధ్యతాయుతంగా నిర్వహిస్తే ఉద్యోగులకు తగిన గుర్తింపు

కొనరావుపేట, ప్రభాతవార్త.



బాధ్యతాయుతంగా విధులను నిర్వహిస్తే ఉద్యోగులకు తగిన గుర్తింపు

ఏదో ఒక రోజు లభిస్తుందని మాజీ ఎంపిటిసి దేవరకొండ నరసింహ చారి అన్నారు. మంగళవారం కొనరావుపేట మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస మూర్తి పదవీ విరమణ వీడ్కోలు సమావేశం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన ఎంపిడిఓ శ్రీనివాసమూర్తిని అధికారులు, కార్యదర్శులు ఘనంగా సన్మానించారు. అనంతరం మాజీ ఎంపిటిసి దేవరకొండ నరసింహ చారి మాట్లాడుతూ వయస్సు మరిచి వృత్తిలో సక్రమంగా విధులు నిర్వహించి, ప్రజల సౌకర్యాలు తీర్చే ఏ అధికారికైనా గుర్తింపు వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రామగిరి ఎంపిడిఓ శైలజ, జగిత్యాల జిల్లా వెటర్నరీ అధికారి మనోహర్, ఆర్ఎస్ఐ రజనీ, పంచాయతీ రాజ్ ఏఈ అంజయ్య, సూపరింటెండెంట్ శంకర్, అన్ని శాఖల అధికారులు, మండల పరిషత్ ఉద్యోగులు, కార్యదర్శులున్నారు.

# విద్యతో ఉజ్వల భవిష్యత్

**- పదిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతులు**

కొనరావుపేట, ప్రభాతవార్త.



విద్యతో ఉజ్వల భవిష్యత్ ఉంటుందని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ, ప్రజా సంబంధాల అధికారి మామిండ్ల దశరథం అన్నారు. మంగళవారం 2024 పదవ తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో 9.0కు పైగా జిపిఎ సాధించిన కొనరావుపేట మండలం కొలనూర్ గ్రామ జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు జి.కీర్తన (9.5జిపిఎ)కు రూ.3016, ఎన్.సుప్రియ (9.0జిపిఎ)కు రూ.2016, పి.వినయ్ (9జిపిఎ)కు రూ.2016 నగదు ప్రోత్సాహక బహుమతులు, జ్ఞాపికలు అందజేసి, శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థి దశలో ఏకాగ్రత అంతా చదువుపై ఉండాలని అన్నారు. అలాగే సామాజిక స్పృహ కలిగి ఉండాలని అన్నారు. కొలనూర్ పాఠశాల విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఇదే విధంగా ప్రతి సంవత్సరం నగదు ప్రోత్సాహం అందిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీపతి శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం, సిఆర్‌పి రాజేశ్వర రావు ఉన్నారు.

# జర్నలిస్టులకు రక్షణ కల్పించాలి

హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 29 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో పని చేస్తున్న అన్ని రంగాల జర నలిస్ట్ లకు రక్షణ కల్పించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (143) నియోజకవర్గ అధ్యక్షులు దుగ్గి ఉషశ్రీ అన్నారు. నియోజకవర్గంలోని పాలకీడుకు చెందిన 6 టివి రిపోర్టర్ వెచ్చా సందీప్‌పై దాడి చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరుతూ ప్రధా న రహదారిపై రాస్తారోకో, ధర్నా నిర్వహించి అనంతరం జర్నలిస్ట్ నాయకులు కోదాడ డీఎస్పీ ఎం.శ్రీధర్‌రెడ్డి, హుజూర్‌నగర్ సిఐ జి.చరమందరాజులకు వినతి పత్రం అందించారు.

# రాజన్నను దర్శించుకున్న డిజేబుల్ వెల్ఫేర్, వెల్ఫేర్ ఆఫ్ సీనియర్ సిటిజన్ అండ్ ట్రాన్స్ జెండర్ కమిషనర్

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని డిజేబుల్ వెల్ఫేర్, వెల్ఫేర్ ఆఫ్ సీనియర్ సిటిజన్ అండ్ ట్రాన్స్ జెండర్ కమిషనర్ బి.శైలజ మంగళవారం దర్శించుకున్నారు. ముందుగా ఆలయంలో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం అందజేయగా, ఆలయ పర్యవేక్షకులు వరి నర్సయ్య లడ్డూ ప్రసాదం అందజేశారు.

# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్

గోదావరిఖని, ప్రభాతవార్త.

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా కార్యదర్శిగా తోడేటి శంకర్ గౌడ్‌ను నియమిస్తూ రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్ నియామకపు పత్రాన్ని మంగళవారం హైదరాబాద్‌లో అందజేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం తెలంగాణ ఉద్యమంలో ఎన్నో ఆందోళన కార్యక్రమాలు, ధర్నాలు, సకల జనుల సమ్మె, జైలు జీవితం ఎన్నో కేసుల్లో ఇబ్బందులు, కష్టాలు, నష్టాలు ఎదుర్కొన్న తోడేటి శంకర్ గౌడ్‌ను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా కార్యదర్శిగా నియమించినందుకు రామగుండం నియోజక వర్గంలోని తెలంగాణ ఉద్యమకారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తన నియామకానికి సహకరించిన చైర్మన్ చీమ శ్రీనివాస్‌కు తోడేటి శంకర్‌గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

## వేములవాడ వార్త

# కిష్టంపేటలో అవగాహన సదస్సు

చందుర్తి, ప్రభాతవార్త.



శిశు సంక్షేమ శాఖ, షీ టీం ఆధ్వర్యంలో బుధవారం బాలల లైంగిక వేధింపులపై చందుర్తి మండలం కిష్టంపేట ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా షీ టీం సిబ్బంది గుడ్ టచ్, బ్యాడ్ టచ్, బాలల హక్కులు, పోక్సో చట్టం గురించి అవగాహన కల్పించారు. ఎవరైనా అమ్మాయిలను వేధింపులకు గురి చేస్తే 100, 1098కు లేదా 871256425 ఫోన్ నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మామిడిపల్లి సీతారాముల ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం

**- వేములవాడ రాజన్న ఆలయ ఈవో వినోద్ రెడ్డి**

కొనరావుపేట, ప్రభాతవార్త.



మామిడిపల్లి కోదండ రామస్వామి ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఈవో వినోద్ రెడ్డి అన్నారు. మంగళవారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ దత్తత దేవాలయమైన మామిడిపల్లి శ్రీ సీతారామస్వామి ఆలయాన్ని ఈవో దర్శించుకున్నారు. ముందుగా ఆలయంతోపాటు పరిసర ప్రాంతాలను పరిశీలించారు. దర్శనానంతరం ఆలయ అర్చకులు వారిని ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ నిలిచిపోయిన ఘాట్ రోడ్డును పరిశీలించి వచ్చే మాఘమాసం లోపు ఘాట్ రోడ్డు పనులు పూర్తయ్యేలా చర్యలు చేపడుతామని, దేవాలయాన్ని అభివృద్ధి చేస్తామని అన్నారు. ఆయన వెంట ఈఈ రాజేష్, డిఈ మైపాల్ రెడ్డి, ఏఈ రామకృష్ణా రావు, అనుబంధ దేవాలయ పర్యవేక్షకులు వెంకట రాజు, ఇన్‌స్పెక్టర్ నరేందర్, అర్చకులు లక్ష్మణ స్వామి, కృష్ణ ఉన్నారు.

# రోడ్డుపై కూలిన చెట్టు

**- రాకపోకలకు అంతరాయం**

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండలం మామిడిపల్లి శివారులో రోడ్డు పక్కనే ఉన్న ఓ చెట్టు రహదారిపై అడ్డంగా కూలి పోయింది. మామిడిపల్లి నుంచి వేములవాడకు వెళ్లే దారిలో ఉన్న ఈ చెట్టు ఒక్కసారిగా రోడ్డుపై కూలిపో యింది. నేలకూలే సమ యంలో అటుగా ఏ వాహనం వేగంగా రాకపోవడంతో ప్రమాదం తప్పింది. అయితే రోడ్డుకు అడ్డంగా చెట్టు కూలిపోవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. చెట్టును వెంటనే తొలగించాలని వాహనదారులు కోరుతున్నారు.

# ముత్తారం కస్తూరిబా పాఠశాల సంఘటనపై కలెక్టర్ విచారణ జరపాలి

- సెగ్గెం శైలజ కుటుంబాన్ని ఆదుకోవాలి
- మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు

మంథని - ప్రభాతవార్త



మంథని డివిజన్‌లోని ముత్తారం మండలంలో కస్తూరిబా పాఠశాలలో విద్యార్థులు అస్వస్థతకు గురికావటానికి గల కారణాలను తెలుసుకోవటానికి జిల్లా కలెక్టర్‌చే విచారణ జరిపించాలని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు డిమాండ్ చేశారు. మంగళవారం రాజగృహలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కస్తూరిబా పాఠశాలలో విద్యార్థినీలతో అక్కడి సిబ్బంది గడ్డిపీకించారని ఆగడ్డిపైన గడ్డిమందు చల్లటంతో వారు తీవ్రంగా అనారోగ్యం పాలైనారని ఆయన అన్నారు. ఈ సంఘటనపైన పూర్తిస్థాయిలో కలెక్టర్ విచారణ జరిపించి దోషులను శిక్షించాలని ఆయన అన్నారు. విద్యార్థులు అస్వస్థతకు గురైతే చలిద్వార వచ్చిందని మంత్రి అనటం సిగ్గుచేటన్నారు. అదేవిదంగా సోమవారం రోడు ప్రమాదంలో మృతిచెందిన సెగ్గెం శైలజ కుటుంబానికి ప్రభుత్వం రూ.. 20లక్షల రూపాయలు పరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. రోడ్డు ప్రమాదాలకు కారణం అవుతున్న ఇసుక లారీలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు ఏగోలం శంకర్‌గౌడ్, పోతిపెద్ది కిషన్‌రెడ్డి, శంకర్‌లాల్, గొబ్బూరి వంశీ తదితరులు పాల్గొన్నారు.

# మంథని వార్త



## ఇంటింటి సర్వే పక్కాగా నిర్వహించాలి

- ముత్తారం ఎంపిడిఓ సురేష్
- ఎన్యూమరేటర్లకు అవగాహన సదస్సు

ముత్తారం, ప్రభాతవార్త.



కుటుంబాల సామాజిక, ఆర్థిక, విద్య స్థితి గతులు తెలుసుకునేందుకు నిర్వహించే ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించాలని ముత్తారం ఎంపిడిఓ ఎం.సురేష్ సూచించారు. మంగళవారం ముత్తారం మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఎన్యూమరేటర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ద్వారా కుటుంబాల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే నిర్వహణ విధి విధానాలను తెలుసుకునేందుకు కార్యక్రమాన్ని చేపడుతుందని తెలిపారు. 150 కుటుంబాలకు ఒక ఎన్యూమరేటర్‌ను ఎంపిక చేయాలని, వారికి అవసరమైన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. సర్వే నిర్వహించేందుకు అవసరమైన పరికరాలు, రూట్ మ్యాప్‌లను ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ అవగాహన సదస్సులో పంచాయతీ కార్యదర్శులు, ఎన్యూమరేటర్లు, అంగన్‌వాడీలు, బిల్ కలెక్టర్లు తదితరులున్నారు.

## మంథనిలో మజారోద్దీన్ స్మారక క్రీడా పోటీలు

మంథని - ప్రభాతవార్త

మంథని మున్సిపాలిటి పరిధిలో దివంగత మాజీ క్రీడాకారుడు మజారోద్దీన్ స్మారక క్రీడా పోటీలను నవంబర్ 11 నుండి 13 వరకు నిర్వహించనున్నట్లు విద్యార్థి యువత అధ్యక్షుడు కొండేల మారుతి, నిర్వాహణ కమిటీ సభ్యుడు సయ్యద్ సిరాజోద్దీన్, రావికంటి సుభాష్ తెలిపారు. మంగళవారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మంథని ప్రభుత్వహైస్కూల్ మైదానంలో నవంబర్ 11 నుండి 13వరకు హైస్కూల్ నుండి డిగ్రీ వరవకు చదువుకునే విద్యార్థులకు బాలికల్లో ఖోఖో,రన్నింగ్, బాలురకు కబడ్డీ, రన్నింగ్ నిర్వహించ బడుతాయని వారు తెలిపారు. అదేవిదంగా సీనియర్ సిటిజన్స్‌కు స్పీడ్ వర్క్ పోటీలు



నిర్వహిస్తామని తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనే వారు నవంబర్ 5లోగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు.

## ముత్తారం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు

- విద్యార్థుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్న సునీల్ రెడ్డి - అస్వస్థతకు గురైన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలి

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని బిజెపి జిల్లా అధ్యక్షుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి మంగళవారం సందర్శించారు. విద్యార్థినీలు తీవ్ర దగ్గుతో ఆదివారం సాయంత్రం అస్వస్థతకు గురైన విషయం తెలుసుకున్న బిజెపి జిల్లా అధ్యక్షుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి పాఠశాలలను సందర్శించి, విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలతోపాటు వంట గదిని పరిశీలించారు. పాఠశాలకు సమీపంలో డంప్ యార్డ్ ఉండటం వద్ద విద్యార్థులకు ఇబ్బందులు ఎదురవు తున్నాయని, సెప్టిక్ ట్యాంక్, డ్రైనేజీ సిస్టం సరిగా లేని కారణంగా క్లాస్ రూమ్స్‌లోకి, హాస్టల్ మెస్‌లోకి దుర్వాసన వస్తుందని తెలిపారు. దీంతో విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్నారని అన్నారు. అస్వస్థతకు గురై కరీంనగర్, హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినీలకు మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని అన్నారు. ఆయన వెంట బిజెపి మండల అధ్యక్షుడు బిరుదు గట్టయ్య, మంథని టౌన్ ఇన్‌ఛార్జి పెయ్యల కుమార్, యువ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి హరీష్ రావు, సీనియర్ నాయకులు మూగ మల్లేష్, మారం శ్రీనివాస్ రెడ్డి, దేవనూరి కొమురయ్య, కెక్కర్ల మహేష్, ప్రశాంత్ గౌడ్, మల్లయ్య, పిట్టల రాజమల్లు తదితరులున్నారు.

## అనాధ వృద్దుల ఆశ్రమానికి కాకతీయ విద్యార్థుల విరాళం

రామగిరి-ప్రభాతవార్త



రామగిరి మండలం కాకతీయ పాఠశాల విద్యార్థులు శ్రీసాయి అనాధ వృద్దుల ఆశ్రమానికి 4520 రూపాయలు విరాళంగా అందించారు. విద్యార్థులకు సేవభావం ఉండాలని,పేదవారి పట్ల దయ కలిగివుండాలని ప్రిన్సిపల్ వెలిశోజు శ్రీధర్ తెలిపారు.డబ్బులు సేకరించి విరాళం అందించిన విద్యార్థులను అభినందించి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో వృద్దుల ఆశ్రమానికి చెందిన మెంబర్ తో పాటు ఉపాధ్యాయులు ఊదరి మమత,రంజిత్,విద్యార్థులు పాల్గొన్నారు.

## అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా బాధ్యతలు స్వీకరించిన వేణు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా డి.వేణు మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేసిన బదిలీలలో భాగంగా ఆసిఫాబాద్ జిల్లా అదనపు కలెక్టర్‌గా పని చేస్తున్న డి.వేణును పెద్దపల్లి జిల్లాకు బదిలీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో కలెక్టర్ కోయ శ్రీ హర్షను అదనపు కలెక్టర్ మర్యాదపూర్వకంగా కలిశారు.

## రుడా ఏర్పాటుపై హర్షం

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం/రామగిరి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (రుడా) ఏర్పాటుకు జీవో జారీ చేయడంపై సమతా సైనిక్ దళ్ రాష్ట్ర నాయకులు మార్వల్ దుర్గం నగేష్ మంగళవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. రుడా ఏర్పాటు వలన పెద్దపల్లి, రామగుండం, రామగిరి, గోదావరిఖని వంటి పారిశ్రామిక ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని అభిప్రాయ పడ్డారు. ముఖ్యంగా సింగరేణి ఉద్యోగులకు, వారి కుటుంబాలలోని యువతకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. రుడా రాకతో ఈ ప్రాంతం అభివృద్ధి చెందడమే కాకుండా హైదరాబాద్ నగరంపై జనాభా వలసల ఒత్తిడి తగ్గుతుందని, ఎక్కడి వాళ్ళు అక్కడే స్థిరపడటానికి అవకాశాలు మెరుగు పడతాయని అన్నారు. రుడా ఏర్పాటుకు జీవో జారీచేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, సహకరించిన మంత్రి శ్రీధర్‌బాబుకు, కీలక పా త్ర పోషించిన ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్‌కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## మిర్జంపేట పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :

కాల్వశ్రీరాంపూర్ మండలం మిర్జంపేట గ్రామంలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న బి.శ్రీనివాస్ ను సస్పెండ్ చేస్తూ జిల్ల కలెక్టర్ మంగళవారం కోయశ్రీ హర్ష ఉత్తర్వులు జారీ చేశారు.మిర్జంపేట గ్రామంలో పంచాయతీ కార్యదర్శిగా బి.శ్రీనివాస్ అధికారులకు సమాచారం అందించకుండా విధులకు గైర్హాజరుకావడం,అనుమతి లేకుండా సెలవు పై వెళ్లడం గమనించిపై అధికారులు పలుమార్లు మెమోలు జారీ చేశారని కలెక్టర్ తెలిపారు.ఉన్నతాధికారులు పలుమార్లు అందించిన సూచనలు ఆదేశాలను పట్టించుకోకుండా,విధులలో చేరమని అక్టోబర్ 26న చివరి అవకాశం ఇచ్చినప్పటికీ విధులలో చేరకపోవడం కారణంగా పంచాయతీ కార్యదర్శిని విధుల నుంచి సస్పెండ్ చేస్తున్నామని కలెక్టర్ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## కాల్వశ్రీరాంపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :

కాల్వశ్రీరాంపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటి నూతన పాలకవర్గం జాబితాను ప్రభుత్వం విడుదల చేసింది. చైర్మన్‌గా మీర్జంపేట గ్రామానికి చెందిన రామిడి తిరుపతిరెడ్డి,వైస్ చైర్మన్‌గా కాల్వశ్రీరాంపూర్‌కు చెందిన సబ్బని రాజమల్లు,సభ్యులుగా కలవేని రాజయ్య,దొమ్మటి రాజయ్య,కదురు మల్లయ్య,ఎనగంటి రవి,నలిగంటి రాంచంద్రం,ఎండి అబ్దుల్ రసూల్,దోబిల సంపత్,కోమల మల్లమ్మ,దాగేటి రాంచంద్రం,కునారం రమేష్,శివనాత్రిక కిషోర్,నార్ల విజయను నియామకం చేశారు.

## ప్రభుత్వాల వ్యతిరేక విధానాలపై ప్రజా పోరాటాలు చేయాలి

మిర్యాలగూడ, అక్టోబర్ 29 ప్రభాతవార్త

పేద ప్రజల కనీస అవసరాలు అమలు చేయకుండా ప్రజలపై మోడి ప్రభుత్వం బారాలు మోపుతున్నారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. మండల 8వ మహాసభ పొదిల శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు.

# విద్యార్థులు లక్ష్యంతో ముందుకు సాగాలి

## - ట్రినిటిలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

పెద్దపల్లి, ప్రభాతవార్త.

ట్రినిటి కళాశాలల్లో ఫ్రెషర్స్ డే వేడుకలను విద్యార్థులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమత హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యంతో ముందుకు సాగాలని అన్నారు. కష్టపడి చదివి మంచి ఉద్యోగాలు సాధించి ఉన్నత స్థాయిలో నిలబడాలని సూచించారు. ట్రినిటి విద్యా సంస్థల్లో చదివిన విద్యార్థులు ఏ ఒక్కరూ కూడా ఖాళీగా ఉండరని, దాని కోసం రానున్న రోజుల్లో మెగా ఉద్యోగ మేళా నిర్వహించి, ప్రతి విద్యార్థి ఉద్యోగిగా మారేలా దోహదపడదామని అన్నారు. అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్ మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వ ఉద్యోగాలు, పరిశ్రమల్లో బిటెక్ చదువుతున్న విద్యార్థుల యొక్క పాత్ర, అవకాశాలు క్షుణ్ణంగా వివరించారు. విద్యార్థులు జోరుగా హుషారుగా నృత్యాలు చేస్తూ ఆట పాటలతో ఉల్లాసంగా, ఉత్సాహంగా నానా హంగామా




చేస్తూ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. విద్యార్థులు చేసిన పలు సాంస్కృతి కార్యక్రమాలు పలువురిని అలరించాయి. ఈ కార్యక్రమంలో ఏవో సురేష్, రాజిరెడ్డి, నటరాజన్, ప్రభాకర్, స్వాతి, పద్మిని, ఆరిఫ్‌తోపాటు పలువురు ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై అవగాహన

జూలపల్లి,ప్రభాతవార్త :



జూలపల్లి మండల కేంద్రంలో మంగళవారం రోజున మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో కుల సర్వే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను నిర్వహించుట గురించి పంచాయతీ కార్యదర్శులకు,అంగన్వాడి టీచర్లు,ఫీల్డ్ అసిస్టెంట్,వివోఏలకు అవగాహన కల్పించారు. ఈ సర్వే సామాజిక,ఆర్థిక,ఉపాధి,రాజకీయలకు అతీతంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. సర్వేకు మంగల ప్రజలు అన్ని విధాల సహాయ సహకారాలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పద్మజ,తహసీల్దార్ స్వర్ణలత,ఎంపీవో అనిల్‌రెడ్డి,వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ ఫీల్డ్ అసిస్టెంట్,వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

## కులగణన సర్వేపై అవగాహన సమావేశం

ఎలిగేడు,ప్రభాతవార్త :



తెలంగాణ ప్రభుత్వం సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వే సమగ్ర కుటుంబ సర్వే జరపడానికి ఆదేశాలు జారీచేయడంతో మంగళవారం ఎలిగేడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో భాస్కరరావు ఎనిమినేటర్లకు అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. సర్వేకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు,పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## ఘనంగా ధన్వంతరి జయంతి ఉత్సవాలు

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం చల్లూరు నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ధన్వంతరి జయంతి ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నారు. జెండా ఆవిష్కరణ కార్యక్రమం అనంతరం చల్లూరు ఆర్‌ఎంపి డాక్టర్లకు చిరు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు నారాయణ దాస్, కార్తీక్, మండల ఉపాధ్యక్షులు ముత్యాల రవీందర్, ప్రధాన కార్యదర్శి తూముల శ్రావణ్ కుమార్, చల్లూరు గ్రామశాఖ ప్రధాన కార్యదర్శి నారాయణ దాస్, అనిల్, ముత్యాల సంపత్, చల్లూరు గ్రామ గౌరవ అధ్యక్షులు నారాయణ, శంకర్, కొత్తగట్టు కుమార్, సతీష్, హరీష్, శంకర్, సతీష్, ఆర్‌ఎంపి డాక్టర్స్ చిన్న మాధవుని నరసింహ రాజు, గంజి రాజేందర్, దాసరి శ్రీనివాస్, డాక్టర్ రమేష్, కుల సభ్యులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన సిబ్బందిని సన్మానించిన చైర్‌పర్సన్

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త :

మున్సిపల్ సమావేశ మందిరంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ మున్సిపల్ సిబ్బంది అయినా వేగంటి గంగు పదవీ విరమణ పొందుతున్నందున ఘనంగా శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ వేగంటి గంగు గత 35 సంవత్సరాల నుండి సమర్థవంతంగా పారిశుద్ధ్య సిబ్బందిగా ఆరవ వార్డులో పనిచేయడం జరిగిందని ఆమె సేవలు మున్సిపాలిటికి మరువలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి. మోహన్, వైస్‌చైర్మన్ చంద్రశేఖర్‌రావు, కౌన్సిలర్స్, కోఅప్షన్ మెంబర్స్, మున్సిపల్ ఉద్యోగులు, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## నవంబర్ 3న ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ, హాకీ పోటీలు

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి అండర్ - 14 బాల, బాలికల కబడ్డీ, హాకీ టోర్నమెంట్ హుజురాబాద్ లో నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి భూపతి శ్రీనివాస్, ఎస్‌జిఎఫ్ మండల కార్యదర్శి పిడి సొల్లు సారయ్యలు తెలిపారు. మంగళవారం హుజురాబాద్ లో వారు మాట్లాడుతూ... ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ, హాకీ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శనివారం హాకీ, కబడ్డీ పోటీలు జరగడమే కాకుండా ఈ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన వారిని జిల్లా స్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి కలిగిన క్రీడాకారులు ఆధార్ కార్డు, స్టడీ, పుట్టిన తేది ధ్రువపత్రాలను తీసుకోని రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ చిరుత శ్రీనివాస్, పిఈటి యేముల రవి కుమార్ లు పాల్గొన్నారు.

## నేత్రదాత మెరుగు శంకర్ సంస్మరణ సభ

ఓదెల, ప్రభాత వార్త:




అన్ని దానాలలోకెళ్ళ నేత్రదానం మహా గొప్ప దానమని, సదాశయ ఫౌండేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ మేరుగు భీష్మచారి, ప్రచార కార్యదర్శి కెఎస్ వాసు, మండల కార్యదర్శి క్యాతం మల్లేశం అన్నారు. ఓదెల మండల కేంద్రానికి చెందిన (రామకృష్ణాపూర్) మెరుగు శంకర్ ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ పనిచేసేవారు. ఇటీవల మృతి చెందగా ఆయన నేత్రాలను కుటుంబ సభ్యులు భార్య అరుణ కొడుకు కోడలు ప్రసాద్, సౌజన్య, ప్రవీణ్, రాజేశ్వరి, కూతురు అల్లుడు ప్రవళిక మహేందర్, మనమలు, మనమరాలు దానం చేశారు. ఈ సందర్భంగా మేర్గు భీష్మాచారి ఆధ్వర్యంలో సంస్మరణ సభను ఘనంగా నిర్వహించి ఘన నివాళులు అర్పించారు. భీష్మచారి మాట్లాడుతూ... నేత్ర, అవయవ, దేహదానం పై వారు అవగాహన కల్పించారు. అపోహాలు వీడి, నేత్రదానం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం నేత్రదాత కుటుంబానికి అభినందన పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సారంగం, రాం నారాయణ, మల్లేశం, పాపయ్య, నేత్రదాత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. వీరిని ఫౌండేషన్ అధ్యక్షులు శ్రావణ్ కుమార్, సాన రామకృష్ణారెడ్డి, నూక రమేష్, పృథ్వీరాజ్, వినోద్ అభినందించారు.

## పల్లగుట్ట దేవాలయాల నిర్మాణం కొరకు విరాళం అందజేత

భీమారం,ప్రభాతవార్త :



భీమారం మండలం మన్నెగూడెం గ్రామంలోని పల్లగుట్టపై నూతనంగా నిర్మిస్తున్న ఆలయాల నిర్మాణం కోసం మన్నెగూడెం గ్రామానికి చెందిన బొబ్బల మీనా-గంగారాంల కుమారుడు బొబ్బల నరేష్ ఒక లక్ష పదకొండు వేల ఒక వంద పదకొండు రూపాయలు విరాళాన్ని ఇవ్వడం జరిగింది.ప్రస్తుతం బొబ్బల నరేష్ సౌదీ అరేబియాలో ఉన్నందున తరపున తన సోదరుడు బొబ్బల మహేష్ ద్వారా ఆలయాల నిర్మాణ బాధ్యతలు చూస్తున్న కమిటీ వారిని కలిసి అట్టి విరాళాన్ని అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ సింగిరెడ్డి నరేష్‌రెడ్డి,తెలు నరేష్,కట్కాం రమేష్,హనుమండ్ల సతీష్,కొండ కిషన్,తేలు రాజేంధర్,సిహెచ్ రవీంధర్‌రావు,నర్సింగరావు,దాసరి పరందాం,బొడ్డు బక్కన్న,సుధవేని శంకర్,ఉమ్మడి రవి,ఏనుగంటి హరీష్,గ్రామ పల్లగుట్ట దేవాలయాల కమిటీ సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం

వెల్గటూర్,ప్రభాతవార్త :



వెల్గటూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేసి బదిలీలు, పదోన్నతులపై వెళ్లిన ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులకు మంగళ వారం ఆత్మీయ వీడ్కోలు సమ్మేళనం నిర్వహించారు.ఇక్కడి పాఠశాలలో పనిచేసి పదోన్నతిపై వెళ్లిన భాషా ఉపాధ్యాయులు రాజేశ్వరి,లావణ్య,మేరి అపరంజి,బదిలీపై వెళ్లిన సోషల్ స్కూల్ అసిస్టెంట్ రాజకుమార్,కార్యాలయ సబార్డినేట్ ఎర్రోల్ల రాజేంధర్‌లకు పాఠశాలలో ఆత్మీయ వీడ్కోలు సన్మానం జరిపారు.ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడుతూ జ్ఞాపికలు శాలువాలు పూలమాలలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ జెడ్పిటిసి సభ్యులు దొరిశెట్టి వెంకటయ్య మాట్లాడుతూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంతో ఉపాధ్యాయుల కృషి ఎంతో ఉంటుందని పేర్కొన్నారు.ఉద్యోగ ఉపాధ్యాయులకు బదిలీలు,పదోన్నతులు సహజమని విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు.ఇక్కడ పనిచేసి వెళ్లిన ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చిప్ప నందయ్య, సీనియర్ ఉపాధ్యాయులు పద్మలత,కొండాల్‌రెడ్డి, ఉపాధ్యా యులు,సిఆర్పీ వైద్య వెంకటేష్,విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# ఇంటింటి సర్వేకు పక్కా ప్రణాళికతో సన్నద్ధం కావాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**- 150 కుటుంబాలకు ఒక ఎన్యూమరేటర్ సిద్ధం చేయాలి**

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:** ఇంటింటి సర్వేకు పక్క ప్రణాళికతో సన్నద్ధం కావాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. పెద్దపల్లి మున్సిపాలిటీ, సుల్తానాబాద్ ఎంపిడిఓ కార్యాలయాలను మంగళవారం సందర్శించి, ఇంటింటి సర్వే నిర్వహణ సన్నద్ధతను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కుటుంబాల ఆర్థిక విద్య, సామాజిక స్థితిగతులను తెలుసుకునేందుకు ఇంటింటి సర్వే చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, దీనికి తగిన విధంగా జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ప్రతి 150 కుటుంబాలను సర్వే చేసేందుకు ఒక ఎన్యూమరేటర్ ఎంపిక చేయాలని, ఎన్యుమరేటర్‌లకు అవసరమైన శిక్షణ కార్యక్రమాలు అందజేయాలని, ఇంటింటి సర్వే నిర్వహించేందుకు వారికి అవసరమైన పరికరాలు, రూట్ మ్యాప్ మొదలు సహాయ, సహకారాలు అందజేయాలని, ప్రభుత్వం



నిర్దేశించిన మేరకు కుటుంబాల ఆర్థిక, సామాజిక విద్యా స్థితిగతుల వివరాలను పక్కాగా సేకరించాలని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# జిల్లా కారాగారం సందర్శించిన కలెక్టర్





**కరీంనగర్, ప్రభాతవార్త:** జల్లా కేంద్రంలోని కారాగారాన్ని మంగళవారం కలెక్టర్ సమేలా సత్పతి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పది స్మార్ట్ టీవీలను జైలు సూపరింటెండెంట్ కె. శ్రీనివాస్‌కు అందించారు. అనంతరం కలెక్టర్ జైలులోని ఖైదీల బ్యారక్‌లు తిరుగుతూ వారికి కల్పిస్తున్న సౌకర్యాల గురించి తెలుసుకున్నారు. కిచెన్, క్యాంటీన్, ఖైదీలు స్వయం ఉపాధి పొందే ఫ్యాక్టరీ, టైలరింగ్ రూములను, టెలిఫోన్ రూమ్, లైబ్రరీ, హాస్పిటల్ బ్యారక్ పరిశీలించి జైలులో ఖైదీలకు అందిస్తున్న భోజనం వివరాలను పరిశీలించారు. స్టోర్ రూమ్ లో సరుకుల నాణ్యతను పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ జైలు జీవితం కడుపుతున్న వారిలో మానసిక ఆందోళనను దూరం చేస్తూ వారిలో సత్ప్రవర్తనను పెంపొందించేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆండర్ ట్రయల్ యుద్ధయిలు, ఖైదీలకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలలని, జైలు నిబంధనలకు అనుగుణంగా అన్ని వసతి, సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఖైదీల్లో మార్పు వచ్చేందుకు జైలు వాతావరణం దోహదపడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జైలర్లు పి. శ్రీనివాస్, రమేష్, డిప్యూటీ జైలర్లు ఎ.శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# సర్వేకు పకడ్బందీ ఏర్పాట్లు చేయండి





**కలెక్టర్ సమేలా పత్పతి**

**కరీంనగర్, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టే సామాజికి, విద్య, ఆర్థిక, ఉద్యోగ రాజకీయ, కుల అంశాలపై నిర్వహించే సర్వేకు పకడ్బంది ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులకు ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో ఇంటింటి సర్వే ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నవంబర్‌లో నిర్వహించే ఇంటింటి సర్వేకు అధికారలు సన్నద్ధం కావాలన్నారు. సర్వే కోసం ఎమ్యూనేటర్లు, ఎమ్యూనేటర్ల బ్లాక్, హౌస్ లిస్టింగ్ ప్రణాళికలను సిద్ధం చేయాలని ఆదేశించారు. మండలలవారీగా, ఎంపీడీవోలు, తహసీల్దార్లు ఎమ్యూనేటర్ల ఎంపికను శ్రద్ధతో జరిపి, వారి వివరాలను బ్లాక్ వారీగా అందజేయాలని ఆదేశించారు. మున్సిపాలిటీలు, నగరపాలక పరిధిలో అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలి అని అన్నారు. సర్వే నిర్వహణ కోసం ఎమ్యూనేటర్లుకు సంబంధించిన ప్రత్యేక శిక్షణను ట్రేనర్స్ ఆఫ్ ట్రేనర్స్ ద్వారా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఒక్కొ ఎమ్యూనేటర్‌కు 150 కుటుంబాల బాధ్యత అప్పగించాలన్నారు. తమకు కేటాయించిన అన్ని కుటుంబాల డాటా ఎన్యుమరేటర్ సేకరించాలన్నారు. ఎన్యుమరేటర్ సేకరించిన డేటాలో 10 శాతం కుంటుంబాలు రాండంగా ఎంచుకొని ఆ ఇళ్లను సందర్శించి డేటాను సూపర్ వైజర్లు మరల తనిఖీ చేయాలన్నారు. ముందుగా సర్వే చేసే ఇళ్లను ఎంచుకొని స్టిక్కర్ అంటించాలన్నారు. తహసీల్దార్, ఎంపీడీఓల దగ్గర గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల వివాస స్థలాల మ్యాప్‌లు, హౌస్ లిస్టింగ్ ఫార్మాట్, 57 ప్రశ్నల ఫార్మాట్, సర్వే పూర్తి అయిన ఇంటిపై అతికించు స్టిక్కర్ అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. ఈ సర్వే అన్ని ప్రభుత్వ పథకాల అమలులో కీలక పాత్ర పోషిస్తుందని ఎటువంటి తప్పులు లేకుండా పూర్తి చేయాలని అధికారులకు ఆధేశించారు. సర్వే సమయంలో ప్రతి ఇంట్లో నివసించే వారి సంఖ్య, ఆధార్, రేషన్ కార్డులు, భూముల సమగ్ర వివరాలు దగ్గర ఉంచుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు ప్రపుల్ దేశాయి, లక్ష్మి కిరణ్, శిక్షణ కలెక్టర్ అజయ్ యావవ్, డీఆర్డీఓ శ్రీధర్, జడ్పీ సీఈవో పవన్ కుమార్, సిపివో కొమురయ్య మాస్టర్ ట్రైనర్లు, తదితరులు పాల్గొన్నారు.

## మిర్జంపేట పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** శ్రీరాంపూర్ మండల మిర్జంపేట గ్రామంలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న బి.శ్రీనివాస్‌ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. శ్రీరాంపూర్ మండలం మిర్జంపేట గ్రామంలో పంచాయతీ కార్యదర్శిగా పని చేస్తున్న బి.శ్రీనివాస్ అధికారులకు సమాచారం అందించకుండా విధులకు గైర్హాజరు కావడం, అనుమతి లేకుండా సెలవుపై వెళ్లడం గమనించి పై అధికారులు పలుమార్లు మెమోలు జారీ చేశారని కలెక్టర్ తెలిపారు. ఉన్నతాధికారులు పలు మార్లు అందించిన సూచనలు, ఆదేశాలను పట్టించుకోకుండా, విధులలో చేరమని అకోటబర్ 26న చివరి అవకాశం ఇచ్చినప్పటికీ విధులలో చేరకపోవడం కారణంగా పంచాయతీ కార్యదర్శిని విధుల నుంచి సస్పెండ్ చేస్తున్నామని కలెక్టర్ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.



## ప్రతి కుటుంబం వివరాలు పక్కాగా సేకరించాలి

**కలెక్టర్ సందీప్ కుమార్ ఝు**



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** జిల్లా వ్యాప్తంగా సమగ్ర కుటంబ సర్వేలో భాగంగా ప్రతి కుటుంబం వివరాలు పక్కాగా సేకరించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝు అదేశించారు. సమీకృత కార్యాలయంలో సమగ్ర కుటంబ సర్వేపై శిక్షణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నవంబర్ ఒకటి నుండి హౌస్ లిస్టింగ్ సర్వే మొదలు అవుతుందని అన్నారు. మాస్టర్ ట్రెయినర్లు తమ పరిదిలో ఎన్యుమరేటర్లుకు సర్వే సందర్భంగా తీసుకోవాల్సిన వివరాలు వాటిని నిర్ణత దరఖాస్తులో నింపాలని అన్నారు ప్రతి అంశాన్ని సంబంధించిన అన్ని బుక్‌లెట్‌లో ఉన్నాయని వాటికి అనుగుణంగా కోడ్ చేయాలని సూచించారు. సర్వేతో జిల్లాలోని అన్ని కుటుంబాల వివరాలు తెలుస్తాయని అన్నారు. ప్రభుత్వం భవిష్యత్తులో చేపట్టమన్న పథకాలు అబివృద్ది పలాలు అందే అవకాశం ఉంటుందని అన్నారు. సర్వే సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు పాటించాల్సిన నియామాలు జిల్లా ప్రణాళిక అధికారి శ్రీనివాసా చారి తెలుపడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్, జడ్పి సీఈవో వినోద్ కుమార్, వేములవాడ అర్డివో రాజేశ్వర్, జిల్లా పంచాయి రాజ్ అధికారి శేషాద్రి, మున్సిపల్ కమిషనర్ లావణ్య ఎస్‌డిసి రాధాభాయి, తదితరులు పాల్గొన్నారు.

## లైసెన్స్ నిబంధనల మేరకే టపాసులు దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలి

**లైసెన్స్ లేకుండా విక్రయిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు**

**పిల్లలు,పెద్దలు టపాసులు పేల్చే సమయంలో సరైన జాగ్రత్తలు తీసుకోవాలి**

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** దీపావళి పండుగను పురస్కరించుకొని టపాసులు దుకాణాలు నిర్వహించేవారు లైసెన్స్ ఉన్నవారు మాత్రమే నిబంధన మేరకే షాపులు ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ సూచించారు. ఎలాంటి అగ్ని ప్రమాదాలు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా దుకాణాలు ఏర్పాటు చేసే ప్రదేశంలో సరైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జనవాసాలు లేని బహిరంగ ప్రదేశంలో మాత్రమే టపాకాయల షాపుల ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. టపాసులను జనావాసాలలో ఎట్టి పరిస్థితుల్లో నిలువ చేయరాదని ఇలా నిలువ చేసే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని సూచించారు. దుకాణాల సమీపంలో ఇసుక, నీరు, ఫైర్ ఎక్స్ ట్రిమిషన్‌లు ఉంచాలని సూచించారు. బాణసంచా విక్రయించే వ్యాపారులతో పాటు టపకాయలు కాల్చే ప్రజలు కూడా తగిన జాగ్రత్తలు పాటించాలని పేర్కొన్నారు. అనుమతి లేకుండా బాణసంచా నిల్వ చేసినా తయారు చేసినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. దీపావళి సందర్భంగా పిల్లలు, పెద్దలు టపాసులు కాల్చే సమయంలో సరైన జాగ్రత్తలు తీసుకొని పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు.

## బీసీ వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రంగంపల్లిలో ఉన్న బిసి బాలుర కళాశాల వసతి గృహాన్ని మంగళవారం రాత్రి కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్‌లో వార్డెన్ అందుబాటులో ఉంటున్నారా, ఆరోగ్య సమస్యలు ఏమైనా ఉన్నాయా, పారిశుద్ధ్యం బాగా ఉందా, స్టడీ అవర్స్ జరుగుతున్నాయా వంటి అంశాలను ఆరా తీసిన కలెక్టర్ వసతి గృహం పని తీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. వసతి గృహంలో విద్యార్థులకు అందిస్తున్న వసతులు, భోజనం నాణ్యత మొదలగు వివరాలను కలెక్టర్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీల్లో కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు తదితరులున్నారు.

